https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో

చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 50 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం,నవంబర్,21, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన..

ఏపీ, తెలంగాణలకు కొత్త కార్యదర్శులు

కాంగ్రెస్ పార్టీలో భారీగా సంస్థాగత మార్పులు

81 మంది ఏఐసీసీ కార్యదర్శులను నియమించిన అధిష్ఠానం

తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రకటించిన కేసీ వేణుగోపాల్

సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ మార్పులని వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్,20 :కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో భారీ సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది. పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఏకంగా 81 మందిని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శులుగా నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ మార్పుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కూడా నూతన కార్యదర్శులను నియమించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలను నచిన్ సావంత్, సైమన్ అలెక్స్‌లకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు అండమాన్ నికోబార్ దీవుల బాధ్యతలను సెంథిల్ అరసు, వి. శంకర్‌లకు కేటాయించారు. వీరి నియామకంతో తెలుగు రాష్ట్రాల్లో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయనున్నారు. జాతీయ స్థాయిలో కమ్యూనికేషన్, ప్రచారం, సోషల్ మీడియా విభాగాల బాధ్యతలను గౌరవ్ పాంధీకి అప్పగించారు. ఉత్తరప్రదేశ్‌కు ఆరుగురు కాగా.. మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, పంజాబ్ వంటి పలు కీలక రాష్ట్రాలకు నలుగురేసి చొప్పున కార్యదర్శులను నియమించారు.



ఢిల్లీకి సంచులు మోసుకెళ్లే విషయంలో

రేవంత్ రెడ్డికి పదికి పది మార్కులు

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు..

ఢిల్లీ పర్యటనలు, బ్యాగుల వ్యవహారంపై తీవ్ర విమర్శలు

హైదరాబాద్, నవంబరు 20: సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీకి సంచులు మోసుకెళ్లే విషయంలో రేవంత్ రెడ్డికి పదికి పది మార్కులు వేయొచ్చంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనల సంఖ్య, బ్యాగుల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు వేశారు. 2015లో జరిగిన ఓటుకు నోటు కేసును ప్రస్తావించిన కేటీఆర్.. అప్పట్లో ఎమ్మెల్యేకు లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన వ్యవహారంలో రేవంత్ రెడ్డి పట్టుబడ్డారని ఆరోపించారు. ఈ కేసుకు సంబంధించి ఫోరెన్సిక్, డాక్యుమెంటరీ ఆధారాలు ఉన్నాయని, ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో బ్యాగులు మోసుకెళ్లే స్థాయి నుంచి ఇప్పుడు ఢిల్లీ వరకు బ్యాగులు తీసుకెళ్లే స్థాయికి ఎదిగారంటూ విమర్శించారు. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎంగా మారారని కూడా ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరుగ్యారంటీల పేరుతో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేశారని, మూడేళ్ల గడుస్తున్నా వాటి అమలు కనిపించడం లేదని విమర్శించారు. ఆటో డ్రైవర్లు, మహిళలు, ఉద్యోగులను అడిగితే ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయం తెలుస్తుందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి వన్‌టైమ్ వండర్ లీడర్ అంటూ విమ ర్శలు చేశారు. మూడేళ్ల పాలనలో చేసిన పను లను వివరించకుండా ప్రతిపక్షాలపై కేసులు పెట్టి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. భారత్ సమ్మిట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమం కాంగ్రెస్ సమ్మిట్‌గా మారిందని వ్యాఖ్యానించారు. 2028 డిసెంబర్‌లో రేవంత్ రెడ్డి రాజకీయంగా గడువు ముగుస్తుందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



వరంగల్‌కు భారీ ప్రాజెక్టులు..

సీఎం రేవంత్ కీలక సమీక్ష

హైదరాబాద్,నవంబర్,20 :రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాలను అభివృద్ధి చేసే ప్రణాళికలపై చర్చించారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు (ఏఐఐబీ), జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో దాదాపు రూ. 20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, వరంగల్ కోట కందకం పునరుద్ధరణ, హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు.

శబరిమల వర్చువల్ క్యూ బుకింగ్‌లపై సైబర్ ఫోరెన్సిక్ నిఘా

తిరువనంతపురం: శబరిమల దర్శనం కోసం వర్చువల్ క్యూ స్లాట్లను పెద్దమొత్తంలో బుక్ చేసి, ఆ తర్వాత రద్దు చేస్తున్న వ్యవహారంపై ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) సైబర్ ఫోరెన్సిక్ నిపుణుల సహాయం కోరింది. బుకింగ్‌ల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించేందుకు బోర్డు దర్యాప్తును వేగవంతం చేసింది. సుమారు 66,000 మంది భక్తులు వర్చువల్ క్యూ స్లాట్లు బుక్ చేసుకోగా,పంబా ద్వారా దర్శనానికి వచ్చిన వారి సంఖ్య కేవలం 40,064 మాత్రమేనని గణాంకాలు వెల్లడించాయి. దీంతో బుకింగ్‌లు చేసుకున్న వారికీ, వాస్తవంగా దర్శనానికి వచ్చిన వారికీ మధ్య దాదాపు 26,000 స్లాట్ల వ్యత్యాసం ఏర్పడింది. ఈ భారీ వ్యత్యాసంపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు బల్క్ బుకింగ్‌లు, రద్దుల వెనుక ఉన్న ఐపీ చిరునామాలను పరిశీలించనున్నారు. అలాగే బహుళ బుకింగ్‌లు చేసేందుకు ఆటోమేటెడ్ బాట్లు, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లను ఉపయోగిస్తున్నారా అనే కోణంలోనూ విచారణ జరగనుంది.



హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా..

నగర ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆహార తయారీ, విక్రయ సంస్థలపై తెలం గాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 11 ప్రత్యేక బృందాలు ‘క్యూర్’ పరిధిలోని 15 మాంస విక్రయ, ప్రాసెసింగ్ యూనిట్లు 4 కరాచీ బేకరీ తయారీ కేంద్రాలపై ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి.



తాజ్‌మహల్, దర్గా చూస్తానన్న పాక్ మంత్రి..

దిమ్మతిరిగే షాకిచ్చిన మోదీ సర్కార్!

న్యూఢిల్లీ,నవంబర్,20 :షాంఘై సహకార సంస్థ సదస్సు నిమిత్తం భారత్‌కు వచ్చిన పాకిస్థాన్ పర్యావరణ శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ వ్యక్తిగత పర్యటనలకు భారత ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిలాలో నవంబరు 20 నుంచి 22 వరకు జరుగుతున్న ఎస్‌సీవో వేదికకే ఆయన రాకను పరిమితం చేస్తూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. భారత పర్యటన సందర్భంగా ఆగ్రాలోని ప్రపంచ వింత తాజ్‌మహల్‌తో పాటు, ఢిల్లీలోని ప్రసిద్ధ నిజాముద్దీన్ దర్గాను దర్శించుకోవాలని ముసాదిక్ మాలిక్ భావించారు. ఇందుకోసం అనుమతులు కోరగా, ఎస్‌సీవో అధికారిక సమావేశాలు మినహా ఇతర ప్రాంతాల సందర్శనకు అనుమతించేది లేదని భారత విదేశాంగ శాఖ తేల్చిచెప్పింది. కేవలం సదస్సులో పాల్గొనడానికి మాత్రమే వీసా మంజూరైందని, అధికారిక వేదికను దాటి ఇతర కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేసింది. 2023లో గోవాలో జరిగిన ఎన్‌సీవో సమావేశానికి బిలావల్ భుట్టో జర్దారీ వచ్చిన తర్వాత, పాకిస్థాన్ మంత్రి భారత్‌లో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. 2025 పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించిన నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో సింధు జలాల ఒప్పందం రద్దు అంశంపై భారత్ పడుతుందన్నారు. ప్రస్తుత కాలంలో గతంలో ఎన్నడూ లేనన్ని సాంకేతిక వనరులు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, సభ్య దేశాల్లోని మ్యూజియంలు, గ్రంథాలయాలు, ఆర్కైవ్‌లలో వేల ఏళ్ల చరిత్రకు సంబంధించిన విలువైన సంపద ఉందని మోదీ గుర్తుచేశారు. ప్రాచీన మ్యానుస్క్రిప్ట్‌లు, అరుదైన గ్రంథాలు, చారిత్రక పత్రాలు, కళాఖండాలు ఆయా నాగరికతల మధ్య సంబంధాలను తెలియజేస్తాయని చెప్పారు.



అజిత్ దోవల్‌కు అమెరికా కోర్టు సమన్లు..

భారత్ తీవ్ర అభ్యంతరం..

న్యూఢిల్లీ,నవంబర్,20 :జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, మాజీ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) చీఫ్ సమంత్ గోయెల్‌పై ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ చేసిన ఆరోపణలను భారత్ మరోసారి తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు నిరాధారమైనవని, అమెరికా కోర్టులో దాఖలైన పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే, పన్నూన్ కేసులో దోవల్, గోయెల్‌లకు సమన్లు అందచేసేందుకు భారత న్యాయస్థానాల సహకారం కోరుతూ అమెరికా కోర్టు ఆదేశాలు జారీ చేసింది.నవంబర్ 13న వెలువడిన ఉత్తర్వుల్లో న్యూయార్క్‌లోని సదరన్ డిస్ట్రిక్ట్ కు చెందిన అమెరికా జిల్లా కోర్టు దోవల్‌కు సంబంధించిన సమన్లు, ఇతర న్యాయపత్రాలను ఢిల్లీలోని పాటియాలా హౌజ్ కోర్టుకు పంపాలని ఆదేశించింది. మాజీ రా చీఫ్ సమంత్ గోయెల్‌కు సంబంధించిన పత్రాలు ద్వారక, తీస్ హజారీ కోర్టులకు పంపాలని కోర్టు క్లర్క్‌ను ఆదేశించింది.



ప్రపంచ శాంతికి సాంస్కృతిక అనుసంధానమే బలమైన గ్యారంటీ.. ప్రధాని మోదీ

ప్రాచీన గ్రంథాలను డిజిటలైజేషన్ చేయాలి

సిల్క్ రూట్స్, బౌద్ధ క్షేత్రాలతో పర్యాటకాభివృద్ధి

న్యూఢిల్లీ,నవంబర్,20 :ప్రపంచ దేశాల మధ్య శాంతికి సాంస్కృతిక అనుసంధానమే బలమైన గ్యారంటీ అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శుక్రవారం ఢిల్లీలోని చారిత్రక పురానా ఖిలాలో తొలి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నాగరికతల సంభాషణ వేదికను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడులు సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ప్రపంచాన్ని ఏకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎస్‌సీఓ దేశాల మధ్య సాంస్కృతిక సహకారాన్ని మరింత విస్తరించేందుకు మోదీ పలు ప్రతిపాదనలు చేశారు. ఎస్‌సీఓ దేశాల సాహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని ప్రధాని మోదీ సూచించారు. అనేక గొప్ప సాహిత్య రచనలు పరిమిత భాషల్లోనే అందుబాటులో ఉన్నాయని, వాటిని ఇతర భాషల్లోకి అనువదించేందుకు ఏఐ సాంకేతికత దోహద



ప్రజల నాడి పట్టుకోవడంలో పూర్తిగా

విఫలమైన రాహుల్ గాంధీ

- ఆందోళన చెందుతున్న దేశ ప్రజలు..- దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న రాహుల్ గాంధీ..-

తెలంగాణలో అధికారంలోకి బీజేపీ: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఢిల్లీ, నవంబర్ 20: దేశ ప్రజల నాడి పట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పూర్తిగా విఫలమయ్యారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి విమర్శించారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలోని నేతలతోపాటు ఆయన దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఒకే ఎజెండాతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవగాహన లేకుండా దేశంపై విషం చిమ్ముతున్నారంటూ రాహుల్ గాంధీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని రాజ్యాంగ సంస్థలను ప్రపంచ వేదికలపై అవమానిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రధాని నరేంద్ర మోదీని అవమానించడం కాదని.. దేశ ప్రజలను అవమానించడమేనని స్పష్టం చేశారు. ప్రధాని మోదీని విమర్శిస్తున్నామని.. మతి మరిచి రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు ఎంపీ రాహుల్ గాంధీలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. దేశ ప్రధాని, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడు తున్నారని ఆరోపించారు. విమర్శించడమే ఎజెండాగా మాట్లాడడం పట్ల దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే సలహాలు, సూచనలు చేయడం లేదని రాహుల్ గాంధీ తీరును ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఎండగట్టారు. తుకుడే గ్యాంగ్‌లతో కలిసి రాహుల్ గాంధీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశం అభివృద్ధి, స్థిరత్వంతో ముందుకు వెళ్తుందని ప్రపంచ దేశాలు చెబుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ 8 లోక్‌సభ సీట్లు ఎలా గెలిచిందో.. మీ పార్టీ సీఎం రేవంత్ రెడ్డిని అడగండంటూ రాహుల్ గాంధీకి కిషన్ రెడ్డి సూచించారు. వచ్చే రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వారి గుట్టు విప్పుకుంటున్నాయని అన్నారు. ఈ పార్టీలకు ఎందుకు ఓటు వేశామని ప్రజలు అనుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి బీజేపీ కృషి చేస్తుందని చెప్పారు. అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోపిడి చేశాయని అన్నారు. బీజేపీ ఆట తెలంగాణలో మొదలు పెడు తుందని.. ఈ రెండు పార్టీల సంగతి చూస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీల బట్టలు విప్పేస్తారని విమర్శించారు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడిపోతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. లోకజ్ఞానం లేకుండా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని విమర్శించారు. విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడి భారతీయులను కలవాలంటూ రాహుల్ గాంధీకి సూచించారు. వాళ్ల విలువ పెరిగిందని చెబుతారని అన్నారు. తెలంగాణ నుంచి వస్తున్న నగదు ఇతరులకు ఇచ్చి ఈవెంట్స్ చేస్తున్నారని అన్నారు.



కావేరీ జలాల వివాదంలో తమిళనాడుకు ఎదురుదెబ్బ..

న్యూఢిల్లీ,నవంబర్,20 :కావేరీ జలాల పంపిణీ వివాదంలో తమిళనాడు ప్రభుత్వా నికి సుప్రీం కోర్టు లో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. కర్ణాటక నుంచి అదనంగా 11 టీఎంసీల నీరు విడుదల చేయాలని త మిళనాడు వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసిం ది. తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ నది నీటి వాటా కోసం చాలా కాలంగా గొడవ నడుస్తూనే ఉంది. నీటిలో ఎవరికి ఎంత భాగం దక్కాలి, దాన్ని ఎలా వాడుకోవాలి అన్నదానిపై ఎప్పటికప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలు వస్తూనే ఉంటాయి. ఈ నేపథ్యంలో నీటి కొరత వల్ల తమ రాష్ట్రంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని, పంటలు దెబ్బతింటున్నాయని తమిళనాడు ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. నీరు అందక రైతులు కష్టాలు పడుతున్నారని, పంటలకు నష్టం జరుగుతోందని, అందుకే అదనపు నీరు అవసరమని స్పష్టం చేసింది. అయితే సుప్రీం కోర్టు ఈ విజ్ఞప్తిని అంగీకరించలేదు.



నిజామాబాద్ జిల్లా సమగ్ర

అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ఆర్మూర్ విలేకరి నవంబర్ 20 (డీకే చాటింపు): వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్ర వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజక వర్గానికి 3150 చేయూత పథకం కింద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంత్రి సీతక్క లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నిజామా బాద్ జిల్లా ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గత మూడు సంవత్సరాల నుండి రోడ్ల నిర్మాణాలు తదితర వాటికి నిధులు కేటాయిస్తు న్నామని, అయితే ఇంకనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాల్సి ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని నియో జకవర్గాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతా మని, ఈ ప్రాంత పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిం దిగా నివేదిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదుర వుతున్నప్పటికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే చేయూత పథకం కింద వివిధ వర్గాల వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసింద న్నారు. తలసేమియా వ్యాధితో బాధపడు తున్న వారికి కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలకు ఇతోధి కంగా ఆర్థిక తోడ్పాటు ను అందిస్తున్నారని అన్నారు. మహిళలు సంఘాలలో సభ్య లుగా చేరి ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లను వెచ్చిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లా డుతూ,ప్రజా ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అన్నారు. గత పాలకులు అనాలో చిత విధానాలతో ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపా యలను వడ్డీ రూపం లో రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ఎక్కడ కూడా సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో కృషి చేస్తోం దని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలుస్తామని, డిచ్ పల్లిలో అన్ని వసతులతో కూడిన అతిథి గృహం నిర్మాణా నికి, నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ అమలు కోసం కృషి చేస్తామన్నారు. అంతకుముందు ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికా రులు, పాల్గొన్నారు.

భారత్‌కి కలిసొచ్చిన సెలవు.. లేదంటే భారీ నష్టాలే!



అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లలో ఒక్కసారిగా ప్రకంపనలు మొదలయ్యా యి. వారం స్టార్ట్ అయిన తొలి రోజే ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ఆసియా దేశాల మార్కెట్లలో ఇన్వెస్టర్లకు భారీ షాక్ తగిలింది. జపాన్ నుంచి దక్షిణ కొరియా, పాకిస్థాన్ వరకు ప్రధాన సూచీలన్నీ నిలువునా కుప్పకూలాయి. అయితే ఈ దారుణ పరిస్థితుల్లో భారతీయ మదుపరులకు మాత్రం అనూహ్య ఊరట లభించింది. సోమవారం గణేష్ చతుర్థి సందర్భంగా భారత స్టాక్ మార్కెట్లు మూతపడటంతో దేశీయ మార్కెట్లను ముంచెత్తాల్సిన పెను నష్టం తాత్కాలికంగా తప్పిపోయింది. వారం మొదటి ట్రేడింగ్ సెషన్‌లో ఆసియా మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. జపాన్ బెంచ్‌మార్క్ సూచీ 'నిక్కీ' ఏకంగా 500 పాయింట్లకు పైగా పతనమై 63,492 వద్దకు జారుకుంది. దక్షిణ కొరియాకు చెందిన 'కోస్పి' 250 పాయింట్లు పతనమై 6,684 వద్ద ట్రేడ్ అవుతోంది. మరోవైపు తైవాన్ మార్కెట్ 322 పాయింట్లు నష్టపోగా, పాకిస్థాన్‌కు చెందిన కరాచీ 100 (ఖాఇ) సూచీ సైతం దాదాపు 188 పాయింట్లు పడిపోయింది. మార్కెట్లు తెరిచిన క్షణం నుంచే అమ్మకాల వెల్లువ కొనసాగడంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్ల సంపద భారీగా ఆవిరైంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ సెలవుల క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్ 14న గణేష్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని భారత స్టాక్ ఎక్స్ఛేంజీలు క్లోజ్ చేశారు. దీంతో ఈక్విటీ (షేర్లు), ఈక్విటీ డెరివేటివ్స్, కరెన్సీ మార్కెట్లలో ఎలాంటి లావాదేవీలు జరగలేదు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఅచీ) కూడా ఉ దయం సెషన్‌లో మూతపడి, సాయంత్రం 5 గంటల నుంచి మాత్రమే కార్యకలాపాలు సాగించనుంది.

ఇప్పటికే గత వారం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న దలాల్ స్ట్రీట్.. సెన్సెక్స్‌లో 2.27 శాతం, నిఫ్టీలో 2 శాతానికి పైగా క్షీణతను చూసింది. ఒకవేళ సోమవారం మన మార్కెట్లు ఓపెన్‌లో ఉండి ఉంటే, గ్లోబల్ మార్కెట్ల ప్రభావంతో దేశీయ మార్కెట్లలో మరింత కరెన్సీ రక్తపాతం నమోదై ఉ ండేదనడంలో ఎలాంటి సందేహం లేదు. సెలవు పుణ్యమా అని భారత మార్కెట్లు ఈ గండం నుంచి గట్టెక్కాయి. ఈ వారం భారత్‌లో ట్రేడింగ్ కేవలం నాలుగు రోజులు మాత్రమే జరగనుంది. గ్లోబల్ మార్కెట్లు ఈ స్థాయిలో కుప్పకూలడానికి మధ్యప్రాచ్యంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలే ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి.

అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్‌ల మధ్య ఘర్షణ వాతావరణం ముదురుతుండ టంతో వ్యూహాత్మక వాణిజ్య మార్గమైన హోర్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై అనిశ్చితి నెలకొంది. దీనికితోడు బాబ్ అల్-మండేబ్ జలసంధి ప్రాంతాన్ని హౌతీ తిరుగుబాటుదారులు తమ ఆధీనంలోకి తెచ్చుకుంటున్నారన్న వార్తలు, సౌదీ అరేబియా చమురు పైప్‌లైన్ మూసివేత పరిస్థితులను మరింత దిగజార్చాయి. ఈ పరిణామాల దెబ్బకు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి.

అమెరికాలో సామ్యవాద జ్వాల.....



పెట్టుబడిదారుల కలల సామ్రాజ్యంలో సామ్యవాద జ్వాల ఎగుస్తోంది. తనకు ఇక ఎదురు ఎవ్వరూ లేరంటూ ఇష్టారీతిన నిర్ణయాలు తీసు కుంటూ పెట్టుబడిదారుల సేవల మునిగితేలుతున్న అధ్యక్ష?లు డొనాల్డ్ ట్రంప్ భావజాలాన్ని ఛీకొట్టి ప్రజాతంత్ర, సామ్యవాద భావాలు వికసిస్తున్నాయి. 21న ప్రముఖ వార్తా సంస్థ 'ద హిందూ' ప్రచురించిన సంపాదకీయం సారాంశామిది.. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం తన అస్తవ్యస్థ విధానాలు, నిర్ణయాలతో దేశ విదేశాంగ విధానాన్ని పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తూనే వుంది. పశ్చిమాసియాలో యుద్ధాలు, వెనిజులాలో అధికారాన్ని ఒక రకంగా హస్తగతం చేసుకోవడం, క్యూబా ఇంధన వాణిజ్యాన్ని ఉక్కిరిబిక్కిరి చేయడం, బహుళపక్ష సంస్థల నుండి బయటకు రావడం, ఇష్టానుసారం సుంకాలు విధించడం వంటి చర్యల్లో కనిపించే ఏకాంతవాదం వంటి అతి దూకుడుతో కూడిన సామ్రాజ్యవాద చర్యల నేపథ్యంలో ట్రంపిజానికి ఒక రాజకీయ ప్రత్యామ్నాయం కోసం ప్రపంచం ఎదురుచూ స్తోంది.

రేవంత్ మార్క్ పాలిటిక్స్..!



హైదరాబాద్, : కాంగ్రెస్ లో అంతర్గత కుమ్ములాటలకు, నాయకత్వంపై అసమ్మతి గళాలకు ఏఐసీసీ హైకమాండ్ గట్టి ముగింపు పలికింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ, కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పించడం ద్వారా అధిష్ఠానం స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించే వరకు ప్రతి అడుగులోనూ పరీక్షలు ఎదుర్కొన్న రేవంత్ రెడ్డి, తాజా పరిణామంతో పార్టీపై తన తిరుగులేని పట్టును మరోసారి నిరూపించుకున్నారు. క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన ఢిల్లీ పెద్దలు, అసంతృప్త నేతల దూకుడుకు బలమైన కళ్లెం వేశారు.ప్రభుత్వ విధానాలు లేదా ముఖ్యమంత్రి శైలిపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్న నేతలకు కొండా సురేఖ ఉద్వాసన ద్వారా అధిష్ఠానం హెచ్చరికలు జారీ చేసింది. క్రమశిక్షణ తప్పితే అది విస్తరించి పార్టీ ఐక్యతకే ముప్పుగా మారుతుందన్న ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రేవంత్‌ను కాదని మరో ప్రత్యామ్నాయ వర్గాన్ని ప్రోత్సహించే ఆలోచన ఏఐసీసీకి లేదని, సీఎంకు పూర్తి స్వేచ్ఛనివ్వడమే సరైన మార్గమని నాయకత్వం భావించింది. ఫలితంగా, ఇన్నాళ్లూ మంత్రివర్గ విస్తరణలో చోటు కోసం లేదా శాఖల మార్పుపై అసంతృప్తి వెళ్లగక్కుతూ వచ్చిన ఆశావహులు ఇప్పుడు ఆచితూచి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.హైకమాండ్ రేవంత్ రెడ్డికి ఇంతటి అండగా నిలవడానికి బలమైన రాజకీయ, ఎన్నికల కారణాలు ఉన్నాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం మొదలుకొని.. ఆ తర్వాత జరిగిన పంచాయతీ, పురపాలక ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వరకు రేవంత్ నాయకత్వంలో పార్టీ వరుస విజయాలను నమోదు చేసింది. దక్షిణ భారతదేశంలో పార్టీకి అత్యంత కీలకమైన తెలంగాణలో ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను నిలువరించడంలో రేవంత్ వ్యూహాలు విజయవంతమయ్యాయి. ఈ పనితీరును గుర్తించిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం, రేవంత్ నాయకత్వాన్ని బలహీనపరిస్తే పార్టీ పునాదులకే నష్టమని స్పష్టం చేసింది.త్వరలోనే జరగనున్న కీలకమైన పట్టణ స్థానిక సంస్థల సమరానికి పార్టీని సమాయత్తం చేయడమే అధిష్ఠానం తక్షణ లక్ష్యం. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లోని క్యూర్ పరిధిలోకి వచ్చే జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు అత్యంత కీలకంగా మారాయి. ఈ నగర పోరుకు ముందు గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, ఏకతాటిపై పార్టీని నడిపించేందుకు రేవంత్‌కు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించింది.ఈ తాజా రాజకీయ మార్పులతో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణ, ప్రక్షాళనపై సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి వెసులుబాటు దక్కింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు, మంత్రుల పనితీరు ఆధారంగా శాఖల మార్పిడి చేపట్టే స్వేచ్ఛ ఆయనకు లభించింది. పార్టీపై సంపూర్ణ ఆధిపత్యం దక్కించుకున్నప్పటికీ, అసమ్మతి పూర్తిగా సమసిపోలేదన్న వాస్తవాన్ని గ్రహించిన రేవంత్.. అన్ని సామాజిక వర్గాలను, సీనియర్ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. పార్టీలో అంతర్గత సమతుల్యతను కాపాడుకుంటూనే, తన నాయకత్వానికి ఎదురులేదని రేవంత్ చాటిచెప్పినట్లయింది

దళిత నేతల పై దాడి చేసిన బీఆర్ఎస్ నేత ఖలీల్ మీర్జాబేగ్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి...

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడి మల్ల నర్సింగ్ డిమాండ్...



బెల్లంపల్లి (డీకే చాటింపు)దళిత కాంగ్రెస్ నేతలపై దాడి చేసిన కులం పేరుతో దూషించిన టిఆర్ఎస్ నాయకుడు ఖలీల్ మిర్జా బేగ్ పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ సెల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల బెల్లంపల్లిలో చేయూత పెన్షన్ల ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా ప్రభుత్వ కార్యక్రమం అయినందున మున్సిపాలిటీలోని కౌన్సిలర్లకు ఇతర ప్రజాప్రతినిధులకు మున్సిపాలిటీ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరు కావలసిన 19 వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ సిమ్రాన్ హాజరు కాలేదన్నారు. ఆమె భర్త మీర్జా కలీం బేగ్ అక్కడికి వచ్చి లబ్ధిదారులైన వారికి పెన్షన్ల ధ్రువపత్రాలు ఇవ్వకుండా వారిపై దౌర్జన్యం చేశాడు అన్నారు ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి కాంపల్లి శ్రీనివాస్, అక్కడే ఉన్న జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాంపల్లి సతీష్ లు కలీం బేగ్ ను ప్రశ్నించారన్నారు. అంతేకాకుండా ఫోన్ చేసి సోదరుడు మీర్జా ఖలీల్ బేగ్ ను అతని అనుచరుడు జమ్మిశెట్టి రాజ్ కుమార్ లను ఖలీమ్ పిలిపించాడన్నారు. వారు సతీష్ ను శ్రీనివాసులను కులం పేరుతో దూషించడం కాకుండా వారిపై ఈ ముగ్గురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారన్నారు. ఈ ఘటనపై వెంటనే బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వారిపై ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. నేర చరిత్ర గల ఖలీల్ మీర్జా బేగ్ పై పూర్తి విచారణ జరిపి ఆయనపై రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాకుండా పీ డీ ఆక్ట్ అమలు చేసి చట్టపరంగా పోలీసులు కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత కాంగ్రెస్ నాయకులపై దాడికి పాల్పడ్డ ఖలీల్ మిర్జాబేగ్ ను సమర్థిస్తూ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. చిన్నయ్య అగ్రకులాలవైపో దళితుల వైపో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్గం చిన్నయ్య హయాంలో బెల్లంపల్లిలో 10 ఏళ్లు గుండాయిజం రాజ్యమేలిందన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పాముల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధు లు కాసర్ల యాద గిరి, సుద్దాల రాజ్ కుమార్ నాయకులు జమ్మికుంట విజయ్ కుమార్, ఎలుక ఆకాష్, గద్దల కుమారస్వామి, గడ్డం శ్రీనివాస్ దుర్గం మహేందర్, రాజ్ కుమార్ దాసరి రాజలింగు, పట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం, అమరావతిని పూర్తి చేస్తాం

విజయనగరం, : భోగాపురం ఎయిర్ పోర్టును ప్రారంభించినట్లుగానే వచ్చే ఏడాది పోలవరం.. ఆ తర్వాత ఏడాది అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభింపచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేసిన చారిత్రాత్మక సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత భావోద్వేగంతో ప్రసంగించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట ప్రారంభోత్సవ వేదికగా ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని, ప్రగతి శక్తిని చాటిచెప్పిన సీఎం.. సముద్ర తీరానికి, పచ్చని కొండలకు నడుమ నిర్మితమైన ఈ విమానాశ్రయం విమాన ప్రయాణికులకు ఒక భూతల స్వర్గాన్ని, సరికొత్త అనుభూతిని అందిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.పదేళ్ల విమానాశ్రయ నిర్మాణ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం విపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. . 2015లో ప్రధాని మోదీ నాయకత్వంలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రకటించి, అన్ని అనుమతులు సాధించి 2019లోనే శంకుస్థాపన చేశాం. నాడు ఈ ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టింది మనమే, నేడు పనులు పూర్తిచేసి గుమ్మడికాయ కట్టింది మనమే అని చంద్రబాబు గర్వంగా ప్రకటించారు. ఇక్కడ ఎర్రబస్సు కూడా రాదంటూ గతంలో అవహేళన చేసిన వారు ఈరోజు రాజకీయంగా అడ్రస్ లేకుండా పోయారని, ఆటంకాలు సృష్టించిన ప్రతి ఒక్కరి వైఫల్యాన్ని దాటుకుని ఉత్తరాంధ్రకు భారీ ఎయిర్ బస్ తెచ్చామని స్పష్టం చేశారు.ఇదే వేదికపై నుంచి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి రెండు కీలకమైన మైలురాళ్లను సీఎం చంద్రబాబు ప్రకటించి అందరినీ ఆకట్టుకున్నారు.

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేసి, 2027 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగానే జాతికి అంకితం చేస్తామని తెలిపారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి మొదటి దశ నిర్మాణాత్మక పనులన్నింటినీ 2028 నాటికి పూర్తి చేసి, ప్రధాని సమక్షంలోనే అట్టహాసంగా ప్రారంభోత్సవం జరుపుతామని సీఎం పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర పారిశ్రామిక రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని వివరిస్తూ.. గడిచిన రెండేళ్ల వ్యవధిలోనే ఈ ప్రాంతానికి 189 భారీ ప్రాజెక్టులను ఆకర్షించామని చంద్రబాబు వెల్లడించారు

వనస్థలిపురంలో సత్య ఏజెన్సీస్ రెండో షోరూమ్ ప్రారంభం



ఎల్బీనగర్, నవంబర్ 20, (డీకే చాటింపు)వనస్థలిపురం వినియోగదా రులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో సత్య ఏజెన్సీస్ తన రెండో షోరూమ్‌ను వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభించింది. ప్రారంభోత్సవం సందర్భంగా టీవీలు,ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు,మొబైల్స్ తదితర గృహోపకరణాలపై ప్రత్యేక రాయితీలు ప్రకటించారు. సులభమైన ఈఎంఐ,జీరో డౌన్‌పేమెంట్, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అంతేకాకుండా ప్రతి మూడు గంటలకు ఒక అదృష్ట విజేతకు సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్‌ను బహుమతిగా అందించనున్నట్లు వెల్లడించారు. వినియోగదారులు ఈ ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మట్టి'మనుషులకు చట్టసభల్లో చోటేది?



తెలంగాణ జనాభాలో కుమ్మరి/శాలివాహన సామాజికవర్గం వాటా 1.2 శాతం ఉన్నందున దామాషా పద్ధతి ప్రకారం.. కనీసం 1 నుంచి 2 ఎమ్మెల్యే సీట్లు ఆ వర్గానికి దకాలి. 17 ఎంపీ సీట్లు ఉ న్నందున ఐదు లోక్‌సభ ఎన్నికలకు ఒకసారి రొటేషన్ పద్ధతిలో ఒక స్థానం ఉండాలి. చట్టసభల్లో నేరుగా ఎన్నికయ్యే అవకాశం లేనప్పుడు నామినేటెడ్ కోటాలో శాసనమండలిలో కనీసం ఒక సీటు అయినా కేటాయించి వారి రాజకీయ శూన్యత్వాన్ని భర్తీ చేయాలి. కానీ, రాష్ట్రం లో 4,31,363 (1.2 శాతం) జనాభా ఉన్న కుమ్మరి సామాజికవర్గా నికి చట్టసభల్లో ఒక సీటు కూడా దకకటం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల నుంచి ఇప్పటికీ కుమ్మరి సామాజికవర్గం ఒక నిశ్శబ్ద ఓటుబ్యాంకుగానే మిగిలిపోయింది. ఉమ్మడి ఏపీలో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికీ, కుమ్మరి కులస్తులకు ఎమ్మెల్యే టికెట్లు దక్కలేదు. జనాభాపరంగా బీసీ-బీ క్యాటగిరీలో ఉన్న వీరు, రాజకీయంగా బలంగా ఉన్న ఇతర బీసీ కులాల నీడలోనే ఉండిపోయారు. కాంగ్రెస్ లేదా టీడీపీ వంటి ప్రధాన పార్టీలు వీరిని కేవలం స్థానిక సంస్థల స్థాయికే పరిమితం చేశాయి. నామినేటెడ్ పదవుల్లో కూడా వీరికి దకిన వాటా నామమాత్రమే. కుమ్మరి సామాజికవర్గానికి చెందిన బలమైన నేత ఐలాపురం వెంకయ్య శాసనమండలి సభ్యునిగా ఎనిమిదేండ్లపాటు పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా తాడూరి శ్రీనివాస్‌కు కేసీఆర్ అవకాశం కల్పించారు. కుమ్మరి కులానికి ఆత్మగౌరవ భవనం కేటాయించారు. రాష్ట్రమంతటా కుమ్మరి జనాభా విస్తరించి ఉన్నది. కానీ, ఏ ఒక నియోజకవర్గంలోనూ గెలుపోటములను శాసించే స్థాయిలో లేదు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 94 మంది కుమ్మరి కులస్తులు సర్పంచులుగా ఎన్నికయ్యారు. పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా గెలిచి సత్తాచాటారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన సీపెక్ డాటా గణాంకాలను పరిశీలిస్తే, సామాజికంగా, ఆర్థికంగా కుమ్మరులు నిలకడగా ఉన్నప్పటికీ రాజకీయంగా ఈ కులం తీవ్ర వివక్షకు గురవుతున్నట్టు కనిపిస్తున్నది. రాష్ట్రం మొత్తం జనాభాలో కుమ్మరుల వాటా 1.2 శాతం. వీరి ఆర్థిక స్థితిగతులు మెరుగ్గానే ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం భూమిలో 1.4 శాతం భూమి వీరి హస్తగతమై ఉన్నది. జనాభా నిష్పత్తి కంటే ఎకువ భూమిని కలిగి ఉండి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తమదైన ముద్ర వేస్తున్నప్పటికీ, రాజకీయంగా మాత్రం వీరి గొంతు చట్టసభలకు చేరడం లేదు. కేవలం ఓటుబ్యాంకు గానే కాకుండా, చట్టసభల్లో నిర్ణయాత్మక శక్తులుగా కుమ్మరులను గుర్తించినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శనివారం 21 - 11 - 2026

ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం..!

దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రెడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం.1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లను ఏకకాలంలో పాలించాయి. లోక్‌సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంపై లోక్‌సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్‌ను పాలించాయి. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది.కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపో యింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టి ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యుమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు, 8 గంటల పని, తదితర సౌకర్యాలు. ఆదివాసీ గిరిజనులకు,పేదలకు కొన్నయినా భూములు దక్కాయంటే కమ్యూనిస్టులు, నక్సలైట్లు, మావోయిస్టులు, వేలాది మంది ప్రాణ త్యాగాలతో సాధించి పెట్టినవే. ఇంతటి మహత్తర ఉద్యమాల చరిత్ర వేల వేల పేజీలు వేలాది పుస్తకాలుగా డాక్యుమెంట్లుగా రికార్డయి వున్నాయి.నిజానికి కాంగ్రెస్ పార్టీ గురించి చాలా మంది చర్చిస్తారు.



28న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ సెలక్షన్ టెస్ట్
11 కేంద్రాలలో పకడ్బందీ చర్యలకు సమీక్షించిన కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 20 (డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 28 వ తేదీన ఉదయం 11:30 నుండి 01:30 మధ్యాహ్నం వరకు జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ –2026 (జీచీఎూ) పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా (11) పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బంది చర్యలకు గాను సమీక్ష నిర్వహించారు.జిల్లాలో పరీక్ష కేంద్రాల వివరాలు తెలిపారు.
1) ఆర్మూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాయ్స్) జిరాయిత్ నగర్
2) ఆర్మూర్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ (గర్ల్స్) జంబి హనుమాన్ టెంపుల్ యందు పరీక్ష కేంద్రము3) బాల్కొండ లోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఎం.పీ.డీ.వో ఆఫీస్ ఎదురుగా పరీక్ష కేంద్రం
4) భీమ్ గల్ లో జిల్లా పరిషత్ హై స్కూల్ (గర్ల్స్) యందు పరీక్ష కేంద్రం 5) భీమ్ గల్ లో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో పరీక్ష కేంద్రం 6) బోధన్ లో విజయ మేరీ హై స్కూల్ రాకాసిపేట్ యందు పరీక్ష కేంద్రం
7) బోధన్ లో గవర్నమెంట్ హై స్కూల్ బిటి నగర్ యందు పరీక్ష కేంద్రం 8) కమ్మర్ పల్లి లో జిల్లా పరిషత్ హై స్కూల్ బస్టాండ్ యందు పరీక్ష కేంద్రం 9) నిజామాబాద్ లో నలంద హై స్కూల్ న్యాల్కల్ రోడ్ యందు పరీక్ష కేంద్రము 10) నిజామాబాద్ లో సెయింట్ ఫ్రాన్సిస్ ది సేల్స్ హై స్కూల్ (ఎస్.ఎఫ్.ఎస్) సుభాష్ నగర్11) నిజామాబాద్ లో గవర్నమెంట్ హై స్కూల్, ఖిల్లా యందు పరీక్ష కేంద్రం లు కలవు.ఈ పరీక్ష ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 01:30 గంటల వరకు కలదు. ఇట్టి ఎగ్జమినేషన్ సెంటర్ లో పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసు కున్నట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య,తెలిపారు. పరీక్షలు జరిగే రోజు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు పరీక్షా కేంద్రముల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 దీచీూ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుం దని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపు లుగా చేరడం నిషేధం. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తేది: 28 న (ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 03 గంటల వరకు) సమీపంలోని ఇంట ర్నెట్ సెంటర్లు , జిరాక్స్ షాపులు మరియు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివే యాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడు తుందని , పరీక్ష కేంద్రము వద్ద అను మానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పోలీస్ కమిషనర్ గారు తెలిపారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థు లందరూ ప్రశాంతంగా , ఆత్మవి శ్వాసంతో పరీక్ష లు రాసి విజయవం తంగాఉత్తీర్ణత సాధించాలని ఆకాం క్షిస్తూ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

ఈ నెల 23న బెల్లంపల్లిలో కార్తీక దీపోత్సవం...
హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహణ...



బెల్లంపల్లి (డీకే చాటింపు)ఈ నెల 23వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ నంబర్-2 క్రీడా మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం జరుగుతుందని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు కంటెవాడ నగేష్, తెలిపారు.శుక్రవారం క్రీడా మైదానంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పవిత్ర మాసమైన కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువారుతెలిపారు.ఈ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తారని వారు తెలిపారు.అతిథులుగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ,ఇతరప్రజాప్రతినిధులుహాజరవుతారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పట్టణంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైవిజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోడి రమేష్, సూరం లక్ష్మీనారాయణ, బాల సంతోష్, కట్ల అశోక్, పీక లక్ష్మణ్, కోడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో కోడె మృతివిషాదంలో రైతు కుటుంబం
-చనిపోయిన కోడె విలువ దాదాపు లక్ష రూపాయలు... -నారాయణపేటలో సంఘటన...
-బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి... -బి.కే.ఎస్ డిమాండ్...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట పట్టణానికి చెందిన గోవింద్ గేరి నర్సింహులు శ్వాసన పల్లి రూట్లో సబ్ స్టేషన్ పరిధిలో తమ పొలంలో శుక్రవారం పశువులను మేపుతుండగా పశుగ్రాశంలో ఉన్న పాము కోడెను కాటు వేసింది.పాము కాటుతో కోడె అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు,బి.కే.ఎస్ నేతలు తెలిపారు.ఎన్నో ఏళ్ల నుంచి నందిమాత వ్యవసాయ పనుల్లో రైతుకు సహకారాన్ని అందించింది.పాము కాటు వేయడంతో ఆ కోడే మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న బాధిత రైతు కుటుంబ సభ్యులు,బి.కే.ఎస్ నేతలు,ఆ ప్రాంతపు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంఘటన రైతు కుటుంబంలో విషాదం నింపింది.పాముకాటుతో మృతి చెందిన కోడే దగ్గర బాధిత రైతు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.భారతీయ కిసాన్ సంఘం నాయకుడు వెంకోబా ఈ విషయాన్ని నారాయణపేట తాహసిల్దార్, పశుసంవర్ధక శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బి.కే.ఎస్ నేతలు తెలిపారు.ప్రభుత్వం ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. సింగారం కాట్రే నరసింహులు,తుప్పూడా, కిష్టప్ప,దేవేంద్రప్ప తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.చనిపోయిన కోడె విలువ దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని బి.కే.ఎస్ నేతలు తెలిపారు.

పేద కుటుంబాలకు అండ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
-నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి...
-కలెక్టర్ తో కలిసి ధన్వాడలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...



నారాయణపేట,(డీకే చాటింపు): దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించి అనేకమంది పేద ప్రజల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచిందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు.శుక్రవారం ధన్వాడ రైతు వేదికలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కలెక్టర్ తో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పాల్గొని పథకం గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ అనేక కుటుంబాల్లో యజమాని చనిపోతే ఆ కుటుంబం ఎంత కష్టాల పాలయిందో మనం చూసామని తెలిపారు. అలాంటి కష్టాలు రాకుండా సీఎం ఏ.రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేశారని తెలిపారు.ఇదివరకు రైతు బీమా కేవలం రైతు కుటుంబానికే ఉంటుంది. కానీ మిగతా ప్రజలకు ఎలాంటి బీమా లేనందున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబంలో ఇందిరమ్మ భీమా అమలు చేస్తారని తెలిపారు.ప్రతి గ్రామంలో కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి బీమా నమోదు చేస్తారని తెలిపారు.18 నుంచి 59 వయసు గల కుటుంబ సభ్యుల్లో ఒకరు నామినేగా పెట్టవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ధన్వాడ గ్రామ సర్పంచ్ జ్యోతి,అధికారులు జడ్.పి.సి.ఈ.ఓ,తహసీల్దార్, ఎం.పి.డి.ఓ,స్పెషల్ ఆఫీసర్, అగ్రికల్చర్ అధికారి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్లో సెంటర్ లైట్‌శీ గ్ ప్రారంభించిన సీతక్క



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 20 (డీకే చాటింపు):ఆర్మూర్ పట్టణం పెర్కిట్ చౌరస్తావద్ద 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కలిసి ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజక వర్గ ఇంచార్జ్, జిల్లా ఉపాధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్, మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్లు తదితర నాయకులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

22,23 తేదీల్లో ఏఐసీసీ ఇంచార్జ్ సందీప్ పర్యటన

(డీకే చాటింపు,హైదరాబాద్): ఏఐసీసీ ఇంచార్జి సందీప్ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు 22,23 రానున్నారు.22న ఉదయం గాంధీ భవన్ లో జరగనున్న పీఏసీ, టీపీసీసీ సలహా కమిటీ ఉమ్మడి సమావేశంలో ఆయన పాల్గొంటారు.అదే రోజు మధ్యాహ్నం టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం లో సందీప్పాల్గొంటారు. 23న గాంధీ భవన్ లో ఉదయం మంత్రులతో వన్ టూ వన్, మధ్యాహ్నం నుంచి డీసీసీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులతో వన్ టూ వన్ సమావేశాలంటాయి. తిరిగి 27న మరోమారు ఏఐసీసీ ఇంచార్జ్ సందీప్ రానున్నారు.27న ఎంపీ, హెమ్మెల్సీ, ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలంటాయి.

నీలిమ పై ఒవైసీ చేసిన వ్యాఖ్యిలు అనైతికం



(డీకే చాటింపు,హైదరాబాద్): కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సనత్ నగర్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు అనైతికమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయమై ఆయన ఒక ప్రకటన చేస్తూ ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకొని ఆమెకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఒవైసీ రాజకీయ కార్యకలాపాలపై రాజ్యసభ ఎంపీ పవన్ ఖేరా వ్యంగ్యంగా స్పందిస్తూ, ఒవైసీ ని విమర్శించారని అందుకు ఒవైసీ పవన్ ఖేరా ను కానీ రాజకీయంగా కానీ విమర్శలు చేయాలి కానీ ఆయన సతీమణి నీలిమపై మాట్లాడడం రాజాకీయ దిగజారుడు అని అన్నారు. "డాక్టర్ కోట నీలిమ తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉన్న మహిళ, రాజకీయ నాయకురాలన్నారు. "పవన్ ఖేరాను విమర్శించే హక్కు ఒవైసీకి ఉంది. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే హక్కు ఉంది. మా రాజకీయాలతో విభేదించే హక్కు కూడా ఉంది. కానీ రాజకీయ కక్షలను తీర్చుకోవడానికి ఒక మహిళ గౌరవాని కించపరచడం పద్ధతి కాదని అన్నారు.

భీమన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న పీసీసీ అధ్యక్షులు,జిల్లా ఇన్చార్జి మంత్రి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 20(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ గ్రామంలో నిర్వహించిన భీమన్న జాతర ఉత్సవాల్లో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమన్న స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలం దరికీ ఆయురారోగ్యా లు, సుఖసంతోషాలు కలగాలని స్వామి వారినిప్రార్థించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా భక్తులతో కలిసి పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్న నాయ కులకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

లింబాద్రిగుట్టపైటెంపుల్ విశ్రాంతి భవనానికి శంకుస్థాపన చేసిన పిసీసీ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 20(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో టూరిజం టెంపుల్ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్నానంతరం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అతిథులకు శాలువాలతో సన్మా నించి ఆశీర్వదించా రు.ఈ కార్యక్ర మంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఈరవత్రి అనిల్, సునీల్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొ న్నారు.

ముప్కాల్ లో చేయూత పింఛన్ల పంపిణీ చేసిన సీతక్క పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 20(డీకే చాటింపు): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గంలోని ముప్కాల్ మండలంలో నూతన చేయూత పింఛన్ల పంపిణీ శుక్రవారం జిల్లా మంత్రి సీతక్కతో పంపిణీ చేయించారు. . ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి సీతక్క పాల్గొని లబ్ధిదారులకు నూతన పింఛన్లను పంపిణీ చేసి బడుగు బలహీన వర్గా ల అభివృద్ధి ప్రభుత్వం పనిచేస్తుందనిఅన్నారు ఈ సందర్భంగా నూత నంగాపింఛన్లుమంజూరైన లబ్ధిదారులతో వారు మాట్లాడారు. అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, గీత కార్మికులు, ఇతర అర్హత కలిగిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడంలో పింఛన్లు కీలక పాత్ర పోషిస్తాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొ న్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భుజంగరావు, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఈరవత్రి అనిల్, సునీల్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రులకు చింతన్ బైఠక్



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి రెండు రోజుల పాటు అత్యంత కీలకమైన మేధోమథన సదస్సు నిర్వహిస్తోంది. ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం వేదికగా బుధ, గురువారాలు ఈ భేటీ జరగనుంది. కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు అందరూ పాల్గొంటున్నారు. వికసిత్ భారత్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా ఇప్పటివరకు సాధించిన ప్రగతిని సమీక్షించడంతో పాటు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన తదుపరి సంస్కరణలు, పాలనా ప్రాధాన్యతలను ఖరారు చేయడమే ఈ సమావేశం ప్రధాన అజెండా అని కేంద్రం ప్రకటించిందిఈ రెండు రోజుల సమావేశంలో ప్రధానమంత్రి ప్రధానంగా నాలుగు కీలక అంశాలపై మంత్రులకు దిశానిర్దేశం చేస్తున్నారు. పథకాల అమలులో వేగం పెంచడం, మంత్రిత్వ శాఖల మధ్య అంతర్గత సమన్వయం , శాఖాపరమైన అవరోధాలు తొలగించడం , సాధారణ ప్రజలకు జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారనే అంశంపై మంత్రుల కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్, సోషల్ మీడియా, ప్రజా సమస్యల పరిష్కార నివేదికలపై మంత్రుల పనితీరును ప్రధాని సమీక్షించనున్నారు.ఈ చింతన్ శిబిరం కోసం కేంద్ర మంత్రులను నాలుగు ప్రధాన గ్రూపులుగా విభజించారు. పథకాల అమలులో వేగం పెంచడం, మంత్రిత్వ శాఖల మధ్య అంతర్గత సమన్వయం , శాఖాపరమైన అవరోధాలు తొలగించడం , సాధారణ ప్రజలకు జీవన సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచడం. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్తున్నారనే అంశంపై మంత్రుల కమ్యూనికేషన్ వ్యూహాలు, డిజిటల్, సోషల్ మీడియా, ప్రజా సమస్యల వరిష్కార నివేదికలపై మంత్రుల వనితీరును ప్రధాని సమీక్షించనున్నారు.ఈ చింతన్ శిబిరం కోసం కేంద్ర మంత్రులను నాలుగు ప్రధాన గ్రూపులుగా విభజించారు. హర్‌దీప్ సింగ్ పూరి, పీయూష్ గోయల్ వంటి సీనియర్ మంత్రుల నేతృత్వంలోని ఈ బృందాలు.. ప్రభుత్వ సంస్కరణలు, టెక్నాలజీ ఆధారిత పాలన, యువత భాగస్వామ్యంపై ప్రత్యేక ప్రజెంటేషన్లు ఇస్తున్నాయి. స్వాతంత్ర్య ఉద్యమం తరహాలోనే వికసిత్ భారత్ ను ఒక ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా ప్రజా ఉద్యమంగా ఎలా మార్చాలనే దానిపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలో మారుతున్న జనాభా తీరుకు అనుగుణంగా సీనియర్ సిటిజన్లను మెంటార్‌షిప్ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, విశ్వవిద్యాలయాల్లోని యువతను దేశాభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానించడంపై చర్చలు సాగుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం సగానికి సమీపిస్తున్న తరుణంలో ఈ భేటీ జరగడం రాజకీయంగా, పరిపాలనాపరంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఆగస్టు 15 ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని మోదీ ప్రస్తావించిన నెక్ట్ లెవల్ రీఫార్మ్స్‌ను కార్యరూపంలోకి తెచ్చేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో, మంత్రుల పనితీరు, శాఖాపరమైన అవుట్‌పుట్ ఆధారంగా కేంద్ర మంత్రివర్గ విస్తరణ లేదా మార్పుచేర్పులు జరగవచ్చన్న ఊహాగానాలు ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తున్న వేళ సదస్సు హాట్ టాపిక్‌గా మారింది

ఫ్యూచర్ సిటీకి సిక్స్ లైన్స్ రోడ్



హైదరాబాద్, :భారత్ ఫ్యూచర్ సిటీకి కీలకమైన రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఓఆర్ఆర్ రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ నుంచి ఆమన్‌గల్లు వరకు 41.5 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రహదారిని నిర్మిస్తున్నారు. రెండు విడతల్లో చేపడుతున్న ప్రాజెక్టుకు మొత్తం రూ.4,621 కోట్ల వ్యయం చేస్తున్నారు. భవిష్యత్‌లో మరో నాలుగు లైన్ల విస్తరణకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. మెట్రో లేదా రైల్వే కారిడార్ కోసం 20 మీటర్ల స్థలాన్ని రిజర్వు చేశారు. ప్రాజెక్టు పూర్తయితే ఫ్యూచర్ సిటీకి రవాణా, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీకి రాజమార్గం రెడీ అవుతోంది. రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రేడియల్ రోడ్డు-1లో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టులో భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మార్గమధ్యంలో ఉన్న చిన్నచిన్న కొండలను తొలగిస్తూ రహదారి నిర్మాణానికి అవసరమైన మట్టిపనులు చేపడుతున్నారు. అవసరమైన చోట్ల వంతెనల నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ నుంచి ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు ఆమన్‌గల్లు వరకు 41.5 కిలోమీటర్ల పొడవున ఈ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్ విధానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మించే ఈ మార్గం భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందుతోంది.ప్రస్తుతం ఆరు లైన్ల రహదారిని నిర్మించనుండగా.. భవిష్యత్తులో మరో నాలుగు లైన్లను విస్తరించేందుకు వీలుగా ప్రణాళిక రూపొందించారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన భూసేకరణ చేపడుతున్నారు. ఈ రహదారి పూర్తయితే ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య అనుసంధానం బలోపేతం కావడంతో పాటు ఫ్యూచర్ సిటీకి వేగవంతమైన రాకపోకలు సాధ్యమవుతాయి.ప్రాజెక్టును రెండు విడతల్లో చేపడుతున్నారు. తొలివిడతలో రావిర్యాల నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తున్నారు. కొంగర్‌ఖుర్ద్, ఫెరోజ్‌గూడ, కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట్ ప్రాంతాల మీదుగా ఈ మార్గం సాగుతుంది. తొలి విడత నిర్మాణానికి రూ.1,911 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. రెండో విడతలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్లు వరకు 22.3 కిలోమీటర్ల మేర రహదారి నిర్మించనున్నారు. కుర్మిద్ద, కడ్తాల్, ఆకుతోటపల్లి, ఆమన్‌గల్లు ప్రాంతాల మీదుగా ఈ మార్గం సాగుతుంది. రెండో విడత కోసం రూ.2,710 కోట్ల వ్యయం చేయనున్నారు. రెండు విడతల పనులను రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్‌అండ్‌టీ సంస్థలు చేపడుతున్నాయి.రహదారి మధ్యలో భవిష్యత్తులో మెట్రో లేదా రైల్వే కారిడార్ ఏర్పాటు చేసేందుకు 20 మీటర్ల స్థలాన్ని ప్రత్యేకంగా రిజర్వు చేయడం ప్రాజెక్టులో మరో కీలక అంశం. దీంతో భవిష్యత్‌లో ప్రజా రవాణా వ్యవస్థను ఈ కారిడార్‌తో అనుసంధానించేందుకు అవకాశం ఉంటుంది.

సోషల్ మీడియాలో ప్రక్షాళన షురూ




వరంగల్, : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన సోషల్ మీడియా యంత్రాంగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేస్తోంది. ప్రతిపక్షాల నుంచి వ్యక్తమవుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. డిజిటల్ యుగంలో సోషల్ మీడియాను ప్రధాన ప్రచార అస్త్రంగా మార్చుకునేందుకు రంగం సిద్ధం చేసిందిసోషల్ మీడియా కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి టీపీసీసీ సోషల్ మీడియా కొత్త చైర్మన్ నవీన్ పెట్టెం నేతృత్వంలో ప్రత్యేక కసరత్తు జరుగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 670 మండలాలకు నూతన సోషల్ మీడియా కోఆర్డినేటర్లను నియమిస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి పూర్తికానున్న ఈ ప్రక్రియ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ వాణి గట్టిగా వినిపించనుంది. ప్రారంభ దశలో వీరందరికీ ఎక్స్ వేదికగా, ఆ తర్వాత అసెంబ్లీ, జిల్లా స్థాయిలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. జూమ్ యాప్ ద్వారా వర్చువల్ విధానంలో నిరంతరం శిక్షణ, సమీక్షలు చేపట్టనున్నారు.కేవలం కార్యకర్తలకే పరిమితం కాకుండా డీసీసీ అధ్యక్షులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, అబ్జర్వర్లు సహా సుమారు 2వేల మంది ముఖ్య నాయకుల సోషల్ మీడియా యాక్టివిటీని పార్టీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోంది. వీరందరి ఆన్‌లైన్ ప్రవర్తనపై పార్టీ సోషల్ మీడియా హ్యాండ్లర్స్ ద్వారా ప్రతి వారం ప్రత్యేక నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన చిన్న వీడియోలను లేదా అధికారిక పోస్టులను ఈ 2వేల మంది నాయకులు రీపోస్ట్ లేదా రీషేర్ చేసినా, అది బూత్ స్థాయి వరకు సులువుగా చేరుకుంటుందని పార్టీ అంచనా వేస్తోంది. ‘సంగటన్ సృజన్ అభియాన్’ ద్వారా సేకరించిన డేటాతో ఈ లీడర్లందరినీ ఒకే వేదికపైకి తెచ్చారు.రాష్ట్రంలో జరుగుతున్న సాఎఫీ ప్రక్రియ నేపథ్యంలో, పార్టీ రక్షణ కోసం బూత్ లెవెల్ ఏజెంట్లను సోషల్ మీడియా వారసులుగా మారుస్తున్నారు. ఇప్పటికే సుమారు 35వేల మంది బీఎల్ఏలకు స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీరంతా టెక్-సావీగా ఉండటంతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి క్రియాశీలకంగా వ్యవహరిస్తే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరుగుండదని పార్టీ భావిస్తోంది. ప్రతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ లేదా ఎమ్మెల్యే తమ పరిధిలోని కనీసం 250 మంది బీఎల్ఏలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని లక్ష్యంగా పెట్టుకున్నారుప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న మైండ్ గేమ్‌ను తిప్పికొట్టడంలో, ప్రభుత్వ విజయాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయడంలో ఈ నూతన వ్యూహం ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.

రేషన్ కార్డులు... తర్వాత ఫించన్లు



హైదరాబాద్, సెప్టెంబర్ : తెలంగాణ రాజకీయాల్లో కేవలం రాజకీయంగా విపక్షాలకు ముచ్చెమటలు పట్టించడమే కాకుండా సామాన్య ప్రజలకు పథకాలు విస్తృతంగా అందించి క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న లక్షలాది కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పట్టాలెక్కించిన కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు మరో సంచలన నిర్ణయం దిశగా అడుగులేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్న అర్హులందరికీ అక్టోబర్ నుంచే కొత్త సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాబోయే పండుగకు ముందే లబ్ధిదారుల చేతుల్లో ఈ పింఛన్ నగదు ఉండేలా చూడాలని అధికారులకు అత్యున్నత స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ మేరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు అందాయి. ఎక్కడా చిన్నపాటి జాప్యానికి కూడా తావులేకుండా, అవసరమైతే మండల, గ్రామ స్థాయిల్లో అదనపు సిబ్బందిని యుద్ధప్రాతిపదికన నియమించుకోవాలని ప్రభుత్వం అధికార యంత్రాంగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హుడికి పెన్షన్ అందేలా పూర్తి పారదర్శకతతో రికార్డులను సిద్ధం చేయాలని, ఎవరి వద్ద నుంచి ఎలాంటి సిఫార్సులు ఆశించకుండా అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేయాలని అధికార వర్గాలు ఆదేశించాయి.సమాజంలో అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి కొత్త పింఛన్లు మంజూరు కాక, వృద్ధులు, వితంతువులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగిన దుస్థితిని కాంగ్రెస్ నాయకత్వం గుర్తు చేస్తోంది. ఇప్పుడు అర్హత ఉన్న ఏ ఒక్క ఒంటరి మహిళ లేదా వితంతువు మిగిలిపోకుండా వంద శాతం కవరేజ్ సాధించాలని నిర్ణయించడం ద్వారా.. మహిళా ఓటు బ్యాంకులో కాంగ్రెస్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేలా పక్కా గ్రౌండ్ లెవల్ ప్లాన్ సిద్ధమైంది. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అట్టడుగు వర్గాల్లో ప్రభుత్వానికి తిరుగులేని సానుకూలతను తీసుకువస్తుందని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.గత కొద్ది రోజులుగా అసెంబ్లీ వేదికగా కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా భూ వివాదాలు, ఫామ్‌హౌస్ లీజులు, దానం అనర్హత అంశాలతో విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి.. సమాంతరంగా సంక్షేమ కార్డును ప్రయోగించడం రాజకీయంగా బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బేనని భావిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే పథకాలు ఆగిపోతాయి అంటూ బీఆర్ఎస్ చేసిన ప్రచారాన్ని తొలుత రేషన్ కార్డుల మంజూరుతో, ఇప్పుడు కానుకగా కొత్త పెన్షన్ల ప్రకటనతో ప్రభుత్వం పటాపంచలు చేసింది. సంక్షేమ లబ్ధిదారులను నేరుగా తమ వైపు తిప్పుకోవడం ద్వారా. ట బీఆర్ఎస్ సంప్రదాయ ఓటు బ్యాంకును గండికొట్టేలా రేవంత్ ప్రభుత్వం వేసిన ఈ డబుల్-స్ట్రోక్ రాజకీయ సమీకరణాలను సమూలంగా మార్చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాచిగూడ రైల్వేస్టేషన్ కొత్త సొబగులు



హైదరాబాద్, : భాగ్యనగర చారిత్రక శోభకు, నిజాం కాలం నాటి నిర్మాణ వైభవానికి ప్రతీకగా నిలిచే కాచిగూడ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూనే ప్రయాణికులకు ఆధునిక సదుపాయాలు అందించేలా స్టేషన్ పునరాభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే ప్రాథమిక ప్రణాళిక సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ కాన్సెప్ట్ ప్లాన్ ప్రకారం సుమారు రూ.474.29 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను ఆధునికీకరించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుతం ఇది కేవలం డ్రాఫ్ట్ ప్లాన్ మాత్రమేనని, తుది ప్రణాళికలో కొన్ని మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు. స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న పురాతన హెరిటేజ్ భవనాన్ని యథాతథంగా పరిరక్షించాలని ప్రతిపాదించారు. అదే సమయంలో తూర్పు వైపు, అంబర్‌పేట వైపున ఆధునిక టెర్మినల్ భవనాన్ని నిర్మించేలా డ్రాఫ్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దీంతో పాత నిర్మాణానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూనే కొత్త అవసరాలకు అనుగుణంగా స్టేషన్‌ను విస్తరించే అవకాశం ఏర్పడుతుంది. ప్లాట్‌ఫాంల పైన 72 మీటర్ల వెడల్పు, 115 మీటర్ల పొడవుతో విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఫుడ్ కోర్టులు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, రిటైల్ అవుట్‌లెట్లు, ప్రదర్శన హాళ్లు, పిల్లల ఆట స్థలాలు వంటి నదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రయాణికులు రైలు కోసం వేచి ఉండే సమయంలో మెరుగైన సౌకర్యాలు పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు.స్టేషన్‌లో రద్దీని తగ్గించి ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడంపై కూడా ప్రణాళికలో దృష్టి పెట్టారు. రైలు ఎక్కే ప్రయాణికులు, రైలు దిగే ప్రయాణికులు ఒకరికి ఒకరు అడ్డంకిగా మారకుండా విడివిడిగా మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు పక్కనే ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్‌తో మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు స్కైవాక్ నిర్మాణాన్ని కూడా ప్రతిపాదించారు. పశ్చిమ, తూర్పు వైపుల వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో పొందుపరిచారు. రైలు, బస్సు, వ్యక్తిగత వాహనాల రాకపోకలను సమన్వయం చేసేలా మల్టీమోడల్ కనెక్టివిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది.కాచిగూడ రైల్వే స్టేషన్ హైదరాబాద్ రైల్వే చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. 1916లో నిజాం కాలంలో నిర్మించిన ఈ స్టేషన్ భవనం ఇండో-ఇస్లామిక్ వాస్తుశిల్ప శైలికి, ఆ కాలం నాటి నిర్మాణ నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. నిజాం స్టేట్ రైల్వేస్ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటైన ఈ స్టేషన్ అప్పట్లో హైదరాబాద్ నగరానికి కీలక రైల్వే కేంద్రంగా మారింది. కాలక్రమంలో నగరం విస్తరించడంతో కాచిగూడ స్టేషన్ ప్రాధాన్యం కూడా పెరిగింది. దశాబ్దాలుగా లక్షలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఈ చారిత్రక భవనం నేటికీ తన ప్రత్యేక రూపాన్ని నిలుపుకుంది. అందుకే పునరాభివృద్ధిలో పాత హెరిటేజ్ భవనాన్ని పరిరక్షిస్తూ.. దాని చుట్టూ ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ప్రాధాన్యంగా మారింది.

ఫాం హౌస్ లో10 ఎకరాల అసైన్డ్ భూమి



మెదక్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ అంశం మరోసారి కేంద్ర బిందువుగా మారింది. ఈ భూములపై ప్రభుత్వం శరవేగంగా విచారణ చేపడుతోంది. సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో ఉన్న ప్రభుత్వ గైరాన్ భూములు, అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై రెవెన్యూ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఎర్రవల్లి, సమీప శివారు వెంకాపురం గ్రామాల్లో గత మూడు రోజులుగా భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వే ద్వారా ప్రభుత్వ భూముల హద్దులను స్పష్టంగా గుర్తించారు. ప్రాథమిక విచారణలో కేసీఆర్ ఫాంహౌస్ పరిధిలో సుమారు 10 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా, దళితులకు కేటాయించాల్సిన ఈ భూములను కొందరు అన్యాక్రాంతం చేసుకుని, ఫాంహౌస్ అవసరాల కోసం నీటి వనరుల నిర్మాణానికి ఉపయోగించినట్లు తేలింది.భూ ఆక్రమణలపై సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు. సర్వే నంబర్ 325 పరిధిలోని సుమారు 388.05 ఎకరాల గైరాన్ భూమి ఆక్రమణలను గుర్తించి, సంబంధిత భూయజమానులకు గత వారంలోనే 180 నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై స్పందించాల్సిన భూయజమానులు ఇవాల్టి నుంచి తమ పత్రాలతో అధికారుల ముందు హాజరవుతున్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఇతర చట్టబద్ధమైన పత్రాలను సమర్పిస్తే పరిశీలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ రాకతో రికార్డులు తారుమారయ్యాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఎర్రవల్లి, శివారు వెంకాపురం గ్రామాల మధ్య సర్వే నంబర్లు, భూ రికార్డుల్లో తీవ్రమైన లొసుగులు, ఓవర్‌లాపింగ్ ఉన్నాయని మర్కుక్ తహశీల్దార్ సరితకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పాండురంగ రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతన్నలకు ప్రత్యామ్నాయ భూములు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీలు నెరవేరలేదని వాపోతున్నారు.ఈ వివాదంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వివాదాస్పద సర్వే నంబర్ 325లో నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూములను అనుభవిస్తున్న అనర్హులను తొలగించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు. నిజమైన దళిత రైతులకు దక్కాల్సిన భూములను వెనక్కి తీసుకుని, నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని సర్కార్ భావిస్తోంది. మరోవైపు ఏ ఒక్క దళితుడి లేదా గిరిజనుడి భూమిని ప్రభుత్వం తీసుకోదని, సెక్షన్ 22ఏ పై మళ్లీ సర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆయుర్వేదానికి పూర్వ వైభవం

హైదరాబాద్ : ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకొస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. నాంపల్లిలోని ఫ్యాబ్సీ భవన్‌లో బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ఆయుర్వేద డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. ఆయుర్వేదం భారతదేశ ప్రాచీన వైద్య సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో దేశాన్ని పాలించిన మొఘలులు, బ్రిటిష్ పాలకులు ఆయుర్వేద వైద్య విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఆయుర్వేదానికి దేశవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతోందని తెలిపారు.ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం లభిస్తోందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ప్రజలకు ఆయుర్వేదంపై మరింత అవగాహన కల్పించడంతోపాటు, సంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక పరిశోధనలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం నుంచి ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులు 20 శాతం పెరిగినట్లు ఆయన గుర్తుచేశారు. ఆయుర్వేద వైద్య విధానం, ఔషధ ఉత్పత్తుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఈ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తోందన్నారు.అనంతరం ఆయుర్వేద రంగంలో విశేష సేవలందిస్తున్న పలువురు వైద్యులను రామచందర్‌రావు ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం అని, వారి సమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తుందని అల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ గోషామహల్ లో జలమండలి గుర్తింపు కార్మిక సంఘం తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయాన్ని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డితోకలసి మధు యాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగానే కోటి మంది కార్మికులకు కనీన వేతనాలను అమలులోకి తీసుకవచ్చిందని చెప్పారు. ఇప్పటికే జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు అదేవిదంగా ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తుదని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిస్కారం అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, త్వరలో జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ గెలిపించాలని మధు యాష్కీ గౌడ్ కోరారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ జలమండలి కార్మికులకు అండగా ఉన్నట్లే ఇతర కార్మికుల సమస్యలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు.

హార్మూజ్‌పై అమెరికా కన్ను..!

హార్మూజ్ జలసంధి అనేది ఏ ఒక్క దేశానికి చెందిన వ్యక్తిగత ఆస్తి కాదు. ఇది ఇరాన్, ఒమన్ దేశాల మధ్య ఉన్న ఒక అంతర్జాతీయ సముద్ర జలమార్గం. భౌగోళికంగా దీని ఉత్తర తీరంలో ఇరాన్, దక్షిణ తీరంలో ఒమన్ దేశాలు ఉన్నాయి. అయితే ఈ మధ్య కాలంలో హార్మూజ్‌పై అమెరికా పెత్తనం ఎక్కువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతర్జాతీయ సముద్ర చట్టాల ప్రకారం ఈ జలసంధిపై ఏ ఒక్క దేశానికీ సంపూర్ణ యాజమాన్యం ఉండదు. ఇరాన్, ఒమన్ దేశాల ప్రాదేశిక జలాల గుండా ఇది వెళ్లినప్పటికీ, ప్రపంచ వాణిజ్య నౌకలు ప్రయాణించడానికి ఇది అంతర్జాతీయ మార్గంగా పరిగణించబడుతుంది. పర్షియన్ గల్ఫ్‌నుంచి బయటకు వచ్చేందుకు ఉన్న ఏకైక సముద్ర మార్గం ఇది కావడంతో, దీనిపై నియంత్రణ కోసం తరచూ రాజకీయ, సైనిక ఉద్రిక్తతలు చోటుచేసుకుంటుంటాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఈ జలసంధిని మళ్లీ మూసేశామని ఇరాన్ ప్రకటించగా.. అది తెరిచే ఉందని అమెరికా అంటోంది. హార్మూజ్‌పై నియంత్రణ తమదేనని టెహ్రాన్ ఘంటాపథంగా చెబుతుండగా.. అక్కడ తాము టోల్ వసూలు చేస్తామని అమెరికా బెదిరింపులకు దిగుతోంది. ప్రస్తుతం హార్మూజ్ పూర్తిగా ఏమీ మూతపడలేదు. సీమైన్స్ కారణంగా ప్రధాన మార్గంలో రాకపోకలు ఆగిపోయినా.. ఈ జలసంధిలోని వేరే మార్గంలో రోజూ పదుల సంఖ్యలో నౌకలు ప్రయాణిస్తున్నాయి. అయితే యుద్ధం మొదలవక ముందున్నంత ఎక్కువ స్థాయిలో మాత్రం రవాణా జరగడం లేదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. హార్మూజ్ నిర్వహణ విషయంలో భవిష్యత్ ప్రణాళికల గురించి ఒమన్‌తోపాటు మరో ఆరు గల్ఫ్ దేశాలతో టెహ్రాన్ ప్రస్తుతం సమాలోచనలు జరుపుతోంది. ఈ జలసంధిలో తామే టోల్ వసూళ్లకు దిగుతామని ట్రంప్ హెచ్చరించినా.. ఆ ప్రక్రియను ఎలా చేపడతారన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే హార్మూజ్‌లో ఎవరు టోల్ వసూళ్లకు దిగినా.. అంతర్జాతీయ జలాల్లో వాణిజ్యానికి సంబంధించి ఇప్పటివరకూ అనుసరిస్తున్న సూత్రాలను ఉల్లంఘించినట్లవుతుంది. హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పెరిగితే ప్రభావం వేల కిలోమీటర్ల దూరంలోని భారత కుటుంబాలపైనా పడొచ్చు.ముడిచమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. 85 శాతానికి పైగా ప్రపంచ సముద్ర మార్గంలో రవాణా అయ్యే చమురులో హార్మూజ్ గుండా వెళ్లేది దాదాపు 20 శాతం ఉంటుందని అంచనా. ఎల్ఎన్‌జి సరఫరాలో కూడా గణనీయమైన భాగం ఇదే మార్గం గుండా వెళ్తుంది. అంటే.. హార్మూజ్‌లో రాకపోకలు ఆగితే ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులకు లోనవుతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతి దేశాల్లో భారత్ ఒకటి. మనం వినియోగించే ముడి చమురులో 85 శాతానికి పైగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటాం.

సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ, కువైట్, ఖతర్ దేశాల నుంచి వచ్చే చమురులో పెద్ద భాగం హార్మూజ్ జలసంధి గుండా వస్తుంది. అంటే.. హార్మూజ్‌లో ఉద్రిక్తత ఆయా దేశాల నుంచి వచ్చే చమురు దిగుమతులపై పడుతుంది. హార్మూజ్ మన దేశంలో లేకపోయినా.. దాని ద్వారా వచ్చే చమురు మన దేశ ఆర్థిక వ్యవస్థని శాసిస్తుంది. ఇరాన్, అమెరికా గత కొన్ని రోజులుగా వాదోపవాదాలు చేసుకుంటున్నది హార్మూజ్ కోసమే. 'హార్మూజ్ జలసంధి ఇక మా భూభాగమే' అని ట్రంప్ ప్రకటించడాన్ని బట్టి దీనిపై ఇరాన్ ఆధిపత్యం తగ్గిపోతోందని చెప్పాలి. హార్మూజ్ జలసంధిలో ఇప్పుడు రెండు మార్గాల్లో నౌకల రాకపోకలు సాగుతున్నాయని చెప్పాలి. ఒకటి ఇరాన్ సూచించిన మార్గం కాగా.. రెండోది ఒమన్ ఉత్తర తీరం మీదుగా వెళ్లే షిప్పింగ్ ఛానెల్.


ఇది అమెరికా సూచించిన ఐక్యరాజ్యసమితి అధికారిక రవాణా మార్గం. అయితే, హార్మూజ్ తమ నియంత్రణలోనే ఉందని చెబుతోన్న ఇరాన్.. ఒమన్ రూట్‌లో వెళ్తోన్న నౌకలపై పదే పదే దాడులు చేస్తోంది. అయినప్పటికీ.. చాలా నౌకలు ఇదే మార్గాన్ని ఎంచుకుంటున్నాయి. అమెరికా నౌకాదళాలు కల్పిస్తోన్న భద్రతతో ఈ నౌకలు ఒమన్ తీరం నుంచి ప్రయాణిస్తున్నాయి. అంటే ఇరాన్ ప్రమేయం లేకుండానే అవి ముందుకెళుతున్నాయి. కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ దేశాలు హార్మూజ్ మీదుగా పర్షియన్ గల్ఫ్‌ను దాటడానికి అతిపెద్ద క్రూడాయిల్ ట్యాంకర్లను వాడుతున్నాయి. ఈ జలసంధి నుంచి ప్రయాణిస్తోన్న అన్ని నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. తాము సూచించిన మార్గంలో ప్రయాణించే నౌకలకు రక్షణ కల్పిస్తోంది. ఇప్పుడు హార్మూజ్‌పై ఆధిపత్యం తగ్గితే ఇరాన్‌కి పెద్ద దెబ్బగానే అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు.

ఎయిర్ ఇండియా విమాన ఛార్జీలపై 10 శాతం డిస్కౌంట్



ఫెస్టివల్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ కింద విద్యార్థులు దేశీయ విమాన టికెట్ ధరలపై 10 శాతం డిస్కౌంట్‌తో పాటు, అదనపు లగేజ్ సదుపాయం మరియు తక్కువ ధరకు డేట్ మార్చుకునే వెసులుబాటును పొందవచ్చు. ఈ ఆఫర్ అక్టోబర్ 20, 2026 వరకు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారిక బుకింగ్ ఛానెళ్ల ద్వారా అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక ఆఫర్ కింద విద్యార్థులకు దేశీయ వాల్యూ ఫేర్లపై 10 శాతం తగ్గింపు లభిస్తుంది. సాధారణంగా ఉండే 15 కిలోల లగేజ్ కు బదులుగా విద్యార్థులు ఏకంగా 25 కిలోల వరకు లగేజ్‌ను ఉచితంగా తీసుకెళ్లవచ్చు. అంటే ఇందులో అదనంగా 10 కిలోల లగేజ్ వెసులుబాటు లభిస్తుంది. అంతేకాకుండా.. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా నేరుగా టికెట్లు బుక్ చేసుకునే విద్యార్థులు కేవలం రూ. 99 చెల్లించి తమ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా డొమెస్టిక్ లేదా ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ బుక్ చేసుకునే కస్టమర్లు 'ఎఎఇఖ' కోడ్‌ను ఉపయోగించి అదనంగా మరో 5 శాతం డిస్కౌంట్ పొందవచ్చని ఎయిర్ లైన్స్ తెలిపింది. అయితే ఇందుకు కొన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఈ విద్యార్థి ఆఫర్‌ను పొందడానికి విద్యార్థులు కనీసం 12 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ప్రయాణ సమయంలో గుర్తింపు పొందిన విద్యా సంస్థ జారీ చేసిన సరైన స్టూడెంట్ ఫోటో ఐడీ కార్డ్‌ను విధిగా కలిగి ఉండాలి. ఈ ఐడీ కార్డ్‌పై విద్యార్థి పేరు , పుట్టిన తేదీ స్పష్టంగా ఉండాలి. ఎయిర్‌పోర్టులో చెక్-ఇన్ చేసే సమయంలో ఈ ఐడీ కార్డ్‌ను చూపించాల్సి ఉంటుంది. విద్యార్థుల ఆఫర్‌తో పాటు.. అర్హత కలిగిన వీసా డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి చేసే దేశీయ, అంతర్జాతీయ విమాన బుకింగ్‌లపై రూ. 600 వరకు తగ్గింపును కూడా ఎయిర్‌లైన్స్ అందిస్తోంది. కస్టమర్లు ఈ ఆఫర్ కోసం 'ఎఎంఈఒజ' కోడ్‌ను ఉపయోగించవచ్చు. ఈ ఆఫర్ అక్టోబర్ 9, 2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజూ 500కి పైగా విమానాలను నడుపుతూ, 48 దేశీయ,16 అంతర్జాతీయ గమ్యస్థానాలను కలుపుతోంది. ఈ ఎయిర్‌లైన్స్ విమాన కాఫ్ట్‌లో 100కి పైగా బోయింగ్ 737, ఎయిర్‌బస్ ం320 విమానాలు ఉన్నాయి. విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గించేందుకు ఈ ప్రత్యేక ఆఫర్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

అమెరికాతో యుద్ధాన్ని కోరుకోవట్లేదు....



ఇరాన్– అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఎప్పుడు ముగియాలో నిర్ణయించాల్సింది అమెరికానేనని స్పష్టం చేశారు. యుద్ధాన్ని కొనసాగించాలని తాము కోరుకోవట్లేదన్నారు. దీన్ని ఎలా ముగించాలనే విషయంలో ఇరుపక్షాల మధ్య ఏకాభిప్రాయం లేదని చెప్పారు. అయితే.. అగ్రరాజ్య ఒత్తిడికి టెహ్రాన్ ఎప్పటికీ లొంగబోదన్నారు. తమ దేశంలోని ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి.. అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ నాయకులు అశాంతి వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఇరాన్‌కు గానీ.. అమెరికాకు గానీ సంఘర్షణలు ప్రయోజనకరం కావని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది చివరి నాటికి యుద్ధం ముగుస్తుందా..? అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు అమెరికా–ఇరాన్ ఘర్షణలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుంటే.. మరోవైపు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియాపై దాడులను ఉద్ధృతం చేస్తున్నారు.తాజాగా మరోసారి హూతీలు రియాద్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారు. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటైన అరామ్‌కో రిఫైనరీపై డ్రోన్, క్షిపణి దాడులు జరిగినట్లు తెలుస్తోంది. రాస్ తనురాలోని ఈ రిఫైనరీ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు హూతీ సైనిక ప్రతినిధి ప్రకటించారు. ఈ దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు.

పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..!



క్రూడ్ ఆయిల్ ధరలు భగ్గుమంటుండటంతో పెట్రోల్, డీజిల్ రేట్లు మళ్ళీ పెరుగుతాయేమోనని అందరిలోనూ రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరగడం వల్ల మన దేశీయ ఆయిల్ కంపెనీలు రోజుకు దాదాపు రూ. 530 కోట్లతో భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. సాధారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధర పెరిగినప్పుడు మన దగ్గర కూడా ఇంధన ధరలను పెంచడం సహజం. అయితే, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ఆలోచన లేదా ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టత రావడంతో వాహనదారులకు పెద్ద ఉపశమనమే లభించింది. ఈ మధ్య కాలంలో భారతీయ క్రూడ్ ఆయిల్ బాస్కెట్ ధర బారెల్‌కు ఏకంగా 115.27 డాలర్లకు చేరుకుంది. ఇక, ఈ నెల సగటు ధర కూడా 114.83 డాలర్లుగా ఉంటూ రికార్డు స్థాయికి దగ్గరవుతోంది. నవంబర్‌లో జరగబోయే అమెరికా మిడ్-టర్మ్ ఎన్నికల నేపథ్యంలో ముడిచమురు మార్కెట్లో మరింత హెచ్చుతగ్గులు ఉండే అవకాశముంది. ఇది భారత దిగుమతుల బిల్లుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల వల్లే ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' (ఎఅఖీం) అంచనా ప్రకారం.. ఇంధన విక్రయ సంస్థలు (ూఓఅబ) రోజువారీగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నాయి. పెట్రోల్‌పై లీటరుకు రూ. 8, డీజిల్‌పై లీటరుకు రూ. 9 చొప్పున మార్కెటింగ్ మార్జిన్లు మైనస్‌లోకి వెళ్లిపోగా, వాస్తవంగా పెట్రోల్‌పై కొన్ని రూపాయలు, డీజిల్‌పై ఏకంగా రూ. 23 వరకు నష్టం వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీనికి తోడు వంటగ్యాస్ (ఒఖఉ) సిలిండర్‌పై కూడా దాదాపు రూ. 300 వరకు రికవరీ లోటు నమోదవుతోంది. చమురు ధరలు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా సరఫరా నిలిచిపోవడమే. ముఖ్యంగా ఆయిల్ ట్యాంకర్లు ఎక్కువగా వెళ్ళే అతిముఖ్యమైన మార్గం 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' గుండా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో గ్లోబల్ మార్కెట్‌లో కొరత ఏర్పడింది. అయితే ఈ సమస్యను పరిష్కరించి ఇంధన నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా భారత ప్రభుత్వం తీవ్రంగా చర్చలు జరుపుతోంది. ధరలు పెంచకుండా ఉండటానికి ప్రభుత్వం ప్రధానంగా ఎనర్జీ సెక్యూరిటీపై దృష్టి పెట్టింది. మన దేశానికి నిరంతరం ఇంధన సరఫరా అందేలా చేయడం కోసం రష్యా నుంచి ముడిచమురు కొనుగోలును కొనసాగించడంతో పాటు.. ఇరాక్, సౌదీ అరేబియాల నుంచి కూడా దిగుమతులు పెంచుకుని సరఫరా వనరులను విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం ముందు మూడు ప్రధానమైన సవాళ్లు ఉన్నాయి. ప్రజలపై భారం పడకుండా దేశీయంగా ఇంధన ధరలను స్థిరంగా ఉంచడం, నష్టాల్లో ఉన్న ఆయిల్ కంపెనీల ఆర్థిక పరిస్థితిని కాపాడటం, గ్లోబల్ టెన్షన్ల మధ్య ఎలాంటి అంతరాయం లేకుండా క్రూడ్ ఆయిల్ దేశానికి వచ్చేలా చూడటం. ఒకవేళ అంతర్జాతీయ మార్కెట్లో చమురు మంట ం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఆయిల్ కంపెనీలను ఆదుకోవడానికి ప్రభుత్వం సొంతంగా ఆర్థిక సాయం లేదా సబ్సిడీని అందించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.

బీఎస్ఈలో ఎన్ఎస్ఈ గ్రాండ్ ఎంట్రీలిస్టింగ్ అయిన గంటలోనే కోటి షేర్లు ట్రేడ్...!



స్టాక్ మార్కెట్లో రక్తపాతం నడుస్తున్న వేళ.. ఒకే ఒక్క స్టాక్ మాత్రం దలాల్ స్ట్రీట్ మొత్తాన్ని తనవైపు తిప్పుకుంది. దేశీయ మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోతున్న తరుణంలో, భారత అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ 'నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్' సరికొత్త చరిత్ర లిఖించింది. బీఎస్ఈ వేదికగా లిస్టయిన క్షణాల్లోనే అద్భుత రికార్డులను తిరగరాసి ఔరా అనిపించింది. కేవలం ఒకే ఒక్క అడుగుతో దేశంలోనే అత్యంత విలువైన టాప్-10 కంపెనీల ఎలైట్ క్లబ్‌లోకి దూసుకెళ్లి దిగ్గజ కార్పొరేట్ సంస్థలనే విస్మయానికి గురిచేసింది. బీఎస్ఈలో అడుగుపెట్టిన వెంటనే ఎన్ఎస్ఈ మార్కెట్ విలువ ఏకంగా రూ.4.56 లక్షల కోట్లకు చేరింది. ఈ దూకుడుతో హిందుస్థాన్ యూనిలీవర్ ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్ ఫార్మా, టైటాన్ వంటి దశాబ్దాల చరిత్ర కలిగిన బడా కంపెనీల మార్కెట్ క్యాప్‌ను వెనక్కి నెట్టి, భారత్‌లోనే 10వ అత్యంత విలువైన కంపెనీగా ఔఇ అవతరించడం విశేషం. మార్కెట్లు తీవ్రఒడిదుడుకుల్లో ఉన్న సమయంలోనూ ఈ ఘనత సాధించడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్ఎస్ఈ ఐపీవో ఇష్యూ ధర రూ.1,785 కాగా, బీఎస్ఈలో రూ.1,800వద్ద నామమాత్రపు ప్రీమియంతో (1% కంటే తక్కువ) లిస్టయింది.అయితే ఆతర్వాత కొనుగోళ్ల జోరు అనూహ్యంగా పుంజుకుంది. నిమి షాల వ్యవధిలోనే స్టాక్ దాదాపు 5 శాతం ఎగబాకి గరిష్టంగా రూ.1,878 స్థాయిని తాకింది. ఆ తర్వాత కాస్త స్థిరపడి 3.36 శాతం లాభంతో రూ. 1,845 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది. అన్నింటి కంటే పెద్ద సెన్సేషన్ ఏమిటంటే.. లిస్టింగ్ అయిన ఫస్ట్ గంటలోనే దాదాపు కోటి (9.8 మిలియన్లు) ఎన్ఎస్ఈ షేర్లు చేతులు మారాయి. ఒక్క గంటవ్యవధిలోనే దాదాపు రూ.1,800 కోట్ల విలువైన ట్రేడింగ్ వాల్యూమ్ నమోదు కావడం మార్కెట్ చరిత్రలోనే అరుదైన రికార్డుగా నిలిచిందని చెబుతున్నారు. సాగిన రూ.22,569 కోట్ల విలువైన ఈ మెగా ఐపీవో 5.71 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇందులో క్యూఐబీ విభాగం12.68 రెట్లు, ఎన్ఐఐ విభాగం 6.55 రెట్లు రెస్పా?న్స్ దక్కించుకోగా, రిటైల్ కేటగిరీ 1.39 రెట్లు స్పందించింది. ఆఫర్ ఫర్ సేల్ విధానంలో భాగంగా దాదాపు 12.64 కోట్ల షేర్లనువిక్రయించడం ద్వారా ఎన్ఎస్ఈ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా సరికొత్త శకానికి నాంది పలికింది. మార్కెట్ నష్టాల సుడిగుండంలో ఉన్నప్పటికీ, ఎన్ఎస్ఈ నమోదు చేసిన ఈ రికార్డు ఎంట్రీ ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

'హ్యాక్స్' సిరీస్‌తో చరిత్ర సృష్టించిన జీన్ స్మార్ట్...



ప్రముఖ నటి జీన్ స్మార్ట్ ఎమ్మి అవార్డ్స్ చరిత్రలో అరుదైన ఘనత సాధించారు. ఒకే టెలివిజన్ షోలోని అన్ని సీజన్లకు గాను ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న తొలి మహిళా నటిగా ఆమె రికార్డు సృష్టించారు. 'హ్యాక్స్' సిరీస్‌లో డెబోరా వాన్స్ పాత్రలో అద్భుత నటనకు గాను ఆమె 'ఉత్తమ కామెడీ సిరీస్ నటి' (ఃవబబి ంఱబితీవబబ తిని జీ అనీఎవటఎ ావతీతివబ) విభాగంలో ఈ అవార్డును గెలుచుకున్నారు. ఎచ్‌బీఓ మాక్స్‌లో ప్రసారమైన 'హ్యాక్స్' ఐదో సీజన్‌కు గాను ఆమెకు ఈ పురస్కారం లభించింది. నటి జెండాయా చేతుల మీదుగా జీన్ స్మార్ట్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు సభలో ఉన్నవారంతా లేచి నిలబడి (స్టాండింగ్ ఒవేషన్) శుభాకాంక్షలు తెలిపారు. అవార్డును స్వీకరించిన అనంతరం జీన్ స్మార్ట్ మాట్లాడుతూ తనదైన శైలిలో నవ్వులు పూయించారు.

ఏఐతో పాటు కంపెనీ అసలైన సంపద కూడా బయటకు వెళ్లే ప్రమాదం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వేగంగా స్వీకరిస్తున్న సంస్థలు, దానిద్వారా లాభాలు పొందడంతో పాటు తమ అత్యంత విలువైన సంస్థాగత జ్ఞానసంపదను కూడా అనుకోకుండా ఏఐ కంపెనీలకు అందించే ప్రమాదం ఉందని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల హెచ్చరించారు. దీన్నే ఆయన 'రివర్స్ ఇన్ఫర్మేషన్ పారడాక్స్' గా అభివర్ణించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్టు చేసిన నాదెళ్ల, ఏఐ యుగంలో కంపెనీలు మేధస్సు కోసం ఒకసారి డబ్బుతో, రెండోసారి తమ సొంత పరిజ్ఞానంతో రెండుసార్లు చెల్లిస్తున్నాయని అన్నారు. ఏఇ నుంచి మెరుగైన ఫలితాలుకావాలంటే సంస్థలు ఎక్కువ సమాచారం, డేటా, పని విధానాలు, అనుభవాలను ప్రాంప్ట్‌ల రూపంలో పంచుకోవాల్సి వస్తోంది. ప్రతిపాదించిన 'ఇన్ఫర్మేషన్ పారడాక్స్'ను ప్రస్తావించిన నాదెళ్ల, ఏఐ దానికి పూర్తి విరుద్ధమైన పరిస్థితిని తీసుకొచ్చిందని అన్నారు. ఇది కేవలం డేటా ప్రైవసీసమస్య కాదు. ఉద్యోగులు చేసే ప్రతి ప్రాంప్ట్,ప్రతి సవరణ, ప్రతి మూల్యాంకనం ఏఐకి సంస్థలోని అనుభవం, నైపుణ్యం, నిర్ణయ సామర్థ్యాన్నినేర్పిస్తుంది. ఏఐసేవలందించే సంస్థలకు వినియోగదారుల గురించి మరింత సమాచారంచేరుతుంటే, తమ జ్ఞానం ఎలాఉపయోగిస్తున్నారనే విషయం కస్టమర్లకు స్పష్టంగా తెలియదు.

పీదోసారి ఎన్నికలకు దానం...



హైదరాబాద్: ఖైరతాబాద్? నియోజకవర్గానికి బై ఎలక్షన్ (ఉపఎన్నిక)? అనివార్యం కానుంది. శాసనసభ్యుడు దానం నాగేందర్?పై అనర్హత వేటు వేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించబోనంటూ ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఆరు నెలల్లోపు బై ఎలక్షన్? నిర్వహించనున్నారు.నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో హైకోర్టు తీర్పు కారణంగా దానంకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోర్టు తీర్పు అనంతరం దానం నాగేందర్ ఈ పరిస్థితిని చాలా చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ఖైరతాబాద్‌కు బై ఎలక్షన్? వస్తే తానే బరిలో ఉంటానంటూ చెప్పారు.2023లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, 2024 మార్చిలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్నారు. అనంతరం సికింద్రాబాద్ లోక్?సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హస్తం పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్? శాసనసభ్యులు స్పీకర్‌ను రెండేళ్ల క్రితమే కోరిన విషయం తెలిసిందే.ఎంపీగా పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం ఇచ్చినందువల్ల అనర్హత వేటు పడుతుందని దానం నాగేందర్ అనుకున్నారు. కోర్టు అనర్హత వేటు వేసినప్పటికీ అందుకు సిద్ధంగా ఉండాలన్న వ్యూహంతోనే ఆయన గుంభనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఖైరతాబాద్‌కు ఒకవేళ బై ఎలక్షన్ వస్తే దానం నాగేందర్ పోటీ చేస్తే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడం ఇది పదోసారి అవుతుంది.దానంపై అనర్హత వేటు పడటంతో తెలంగాణ భవన్ వద్ద భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్?) నేతలు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. తమ పోరాటం ఫలించిందని, ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ రాజకీయాలకు ఇది చెంపపెట్టు అని ఖైరతాబాద్ బీఆర్ఎస్? ఇన్‌ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి అన్నారు.దానం నాగేందర్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విజయమని బీజేపీ తెలంగాణ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల నమ్మకాన్ని కాదంటే తగిన ఫలితం ఎదురవుతుందని వివరించారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం చేసిన పోరాటం ఫలించింది అని రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.దానం నాగేందర్?పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్?ఎస్? శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టివేసిన విషయం తెలిందే. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వీరిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా, దానంపై హైకోర్టు శుక్రవారం అనర్హత వేటు వేసింది. ఈ మేరకు దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ వెలువరించిన తీర్పులను రద్దు చేస్తూ హైకోర్టు 91 పేజీల తీర్పు వెలువరించింది. స్పీకర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి?, బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లను అనుమతించింది. 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది.బీఆర్?ఎస్? సభ్యుడిగా ఉంటూ కాంగ్రెస్ అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసినందున రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు పేర్కొంది. దానంపై అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు పరిగణనలోకి తీసుకోవాలంది. ఈ ఉత్తర్వుల కాపీని స్పీకర్ సెక్రటరీకి, ఎన్నికల సంఘానికి పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డులు



ఏలూరు, : పాలనలో సరికొత్త సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందించనున్నారు. సోమవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులపై అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. జూన్ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పౌరసేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పాలనాపరంగా పలు సంస్కరణలు తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే పాలనలో టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో స్మార్ట్ ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని ఆలోచన చేస్తోంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టమ్ ద్వారా వచ్చే జూన్ కల్లా రాష్ట్రంలోని కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సంజీవని ప్రాజెక్టు, జనాభా నిర్వహణ, పౌష్టికాహారం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సంజీవని ప్రాజెక్టు కింద జులై నాటికి రాష్ట్రంలోని 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల గురించి చంద్రబాబు చర్చించారు. జూన్ నాటికి రాష్ట్రంలోని కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు వచ్చే సంవత్సరానికి ఏపీని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.మరోవైపు ఈ ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయనుంది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందిస్తారు. ప్రతీ కుటుంబాన్ని ఓ యూనిట్ కింద పరిగణిస్తారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల మీద ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబం సమాచారం, వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు, పీ4 అంశాలు వంటివి తెలిసేలా ఈ కార్డులను డిజైన్ చేయనున్నారు.అలాగే ఈ కార్డుల సాయంతో రేషన్ కార్డు సేవలు, ఉపకార వేతనాలు, కులధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల వివరాలు, వ్యాక్సినేషన్ వంటి వివరాలను ట్రాక్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డులలో కుటుంబం మొత్తం వివరాలు ఉండటంతో.. సంక్షేమ పథకాల అమలు సమయంలో అర్హులకు లబ్ధి చేకూరనుంది. అలాగే పౌరసేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కుటుంబం మొత్తం సమాచారం ఉండటంతో పత్రాలను మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

యూపీలో ఎస్పీ రథయాత్ర....



న్యూఢిల్లీ, : ఎన్నికలంటే అన్ని పార్టీలూ ఏదో ఒక యాత్ర చేపడతాయి. అది పాదయాత్రా? బస్సు యాత్రా? రథ యాత్రా? ఇలా రకరకాల యాత్రలను నిర్వహిస్తూ, ప్రజలకు దగ్గరవ్వడానికి ప్రయత్నాలు చేస్తారు. ఇది కలిసొస్తుంది కూడా. చాలా మంది నేతలు ఈ యాత్రలతో అత్యంత కీలకమైన పదవులను పొందగలిగారు కూడా.ఇప్పుడు ఇదే కోవలో సమాజ్ వాదీ పార్టీ అధినేత, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా వచ్చి చేరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, లక్నో నుంచి రాయ్‌బరేలీ వరకు 'ఖఆం రథ యాత్ర' ప్రచారాన్ని ప్రారంభించారు. 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం చేపట్టిన ఈ యాత్రలో భాగంగా, పార్టీ కార్యకర్తలతో కూడిన ఎరుపు రంగు బస్సులు గురువారం రాష్ట్ర రాజధాని నుంచి బయలుదేరాయి. వెనుకబడిన వర్గాలు, దళితులు మరియు మైనారిటీల (పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్) కూటమిపై దృష్టి సారిస్తూ, మధ్య ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా ఈ 'ఖఆం రథ' యాత్రను నిర్వహిస్తున్నారు.దీనిని అఖిలేష్ యాదవ్ ప్రగతిశీల, సానుకూల దృక్పథం కలిగిన కూటమిగా అభివర్ణించారు.ఏ వర్గాలనైతే దృష్టిలో పెట్టుకొని అఖిలేష్ రథయాత్రను ప్రారంభించారో, అవే వర్గాలు గత ఎన్నికల్లో బీజేపీకి గంపగుత్తగా మద్దతిచ్చాయి. అందులో కొన్ని ఎంఐఎంకి మద్దతిచ్చాయి. ఈ సారి వాటిని చీల్చాలని అఖిలేష్ ఓ వ్యూహం కూడా వేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ రథ యాత్రకు అఖిలేష్ అచ్చు అలాంటి పేరే పెట్టారు కూడా. పిచ్‌డా, దళిత్, అల్పసంఖ్యాక్ అని రథయాత్ర పేరు. అంతేకాకుండా ఒక్క రథయాత్రతో మూడు లక్ష్యాలను సాధించాలని అఖిలేష్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కుల ప్రాతిపదికన ప్రజలను సమీకరించడం, ప్రెషర్ పాలిటిక్స్ ను తెరపైకి తేవడం రెండోది, ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం. ఈ మూడు లక్ష్యాల కోసం ఈ యాత్రను చేపడుతున్నారు.రాహుల్ గాంధీ పార్లమెంటరీ నియోజకవర్గమైన రాయ్‌బరేలీకి అఖిలేష్ 'ఖఆం రథం' రాకపై వివిధ రాజకీయ విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, లోక్‌సభ ఎన్నికల మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'ఇండియా' కూటమి పటిష్టంగా కొనసాగుతుందని అఖిలేష్ యాదవ్ స్పష్టం చేస్తున్నారు. ఈ కూటమిలో సీట్ల పంపకాలకు సంబంధించి ఇరు పార్టీల నాయకులు ప్రకటనలు చేస్తున్నారు.రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ ఎంపీ అయినప్పటికీ, 1999 నుండి కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని నిరంతరాయంగా తన ఆధీనంలో ఉంచుకుంటూ వస్తోందన్న విషయాన్ని గమనించాలి. అయితే, ఆ ప్రాంతంలో పార్టీకి ఒక్క అసెంబ్లీ స్థానం కూడా లేదు. రాయ్‌బరేలీలో మొత్తం ఆరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి; 2022 అసెంబ్లీ ఎన్నికల్లో వీటిలో నాలుగింటిని ఎస్పీ గెలుచుకోగా, రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఈ సారి రాయ్ బరేలీపై కూడా అఖిలేష్ కన్నేశారు.

టీడీపీలో ఫైర్ బ్రాండ్ మహిళా లీడర్లు




విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ విజయ పరంపరకు మహిళా నేతలు నేడు అసలైన పిల్లర్లుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా రెడ్డప్పగారి మాధవీరెడ్డి, మంత్రి సవిత, హోంమంత్రి వంగలపూడి అనిత, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, మంత్రి సంధ్యారాణి వంటి నేతలు నేడు అసెంబ్లీలోనూ, బయటా తమ గళాన్ని వినిపిస్తూ ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. వీరిలో కొందరు రాజకీయ వారసత్వంతో వచ్చినా, మరికొందరు సామాన్యులుగా రాజకీయాల్లోకి వచ్చినా.. తమదైన శైలిలో అరాచక శక్తులపై పోరాడుతూ పార్టీలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. రాయలసీమ గడ్డపై భూమా అఖిలప్రియ,గౌరు చరిత రెడ్డి వంటి వారు చూపుతున్న తెగువ రాజకీయాన్ని మరో స్థాయికి తీసుకువెళ్లింది. అరాచక పార్టీగా ముద్రపడిన వైసీపీ నాయకుల బెదిరింపులకు వెరవకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు అండగా నిలవడంలో వీరు ముందుంటున్నారు. అలాగే గౌతు శిరీష, యువ నేత బండారు శ్రావణి శ్రీ వంటి వారు తమ వాగ్ధాటితో, కార్యదక్షతతో మెరుస్తున్నారు. వీరంతా కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న తీరు టీడీపీని మహిళా పక్షపాత పార్టీగా గట్టిగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో వీరు ఎదుర్కొన్న వేధింపులు, పెట్టిన అక్రమ కేసులు వీరిని మరింతగా రాటుదేల్చాయే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గించలేకపోయాయి.చంద్రబాబు నాయుడు దూరదృష్టితో టీడీపీలో మహిళలకు లభిస్తున్న ప్రాధాన్యత నేడు ఫలితాలను ఇస్తోంది. నారీ శక్తి ని కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయడం వల్లే వీరు స్వతంత్రంగా , ధైర్యంగా తమ నిర్ణయాలను వెల్లడించగలుగుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ మహిళా నేతలు చూపిస్తున్న చురుకుదనం సోషల్ మీడియాలో సైతం సెన్సేషన్ సృష్టిస్తోంది. తమ మీద దాడి జరిగినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా.. రెట్టింపు వేగంతో కౌంటర్ ఇస్తూ ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు.ఏపీ రాజకీయాల్లో ఈ మహిళా నేతలు ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో చెత్తాచెదారం..!



హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం.. పట్టించుకోని అధికారుల తీరు విద్యార్థులకు శాపంగా మారింది. పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనాభ్యసించాల్సిన విద్యార్థులు పేరుకుపోయిన చెత్త చెదారంతో సావాసం చేస్తున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాల్సిన విద్యార్థులు రోగాల బారిన ఇంటికెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. తమ పిల్లలు ఇలాంటి వాతావరణంలో ఉండాల్సి రావడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్: కాంగ్రెస్ ప్రభుత్వం తూతూమంత్రంగా ఉత్తుత్తి స్పోర్ట్స్ స్కూల్ హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించారు. ఇంకా ఇప్పటివరకు ఎలాంటి జీవో ప్రకటించలేదు.అరకొర వసతులు సమకూర్చి నెట్టుకొస్తున్నారు. రెండేళ్లుగా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్పోర్ట్స్ పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులు ఆందోళనకరం గా మారాయి. పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. దీంతో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు క్రీడలతో పాటు నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన పాఠశాల ఆవరణలోనే చెత్త పేరుకుపోవడం పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోని అధికారులు..: చెత్త కారణంగా దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పాటు దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. అపరిశుభ్రత కారణంగా విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు ఎటువైపు కన్నెత్తి చూడడం లేదని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్పోర్ట్స్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంతా జెనీమయం!



హైదరాబాద్: మీరు ఏది కోరుకుంటే దాన్ని నెరవేర్చే 'అల్లావుద్దీన్ అద్భుత దీపం' గురించి వినే ఉంటారు కదా? ఇప్పుడు టెక్ ప్రపంచంలో అలాంటి ఓ మ్యాజిక్‌నే నిజం చేయబోతున్నది గూగుల్. అవును.. సుందర్ పిచాయ్ఇటీవల ప్రకటించిన'ప్రాజెక్ట్ జెనీ' ఇప్పుడు ఇంటర్నెట్ లోకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఇది ఈ లోకానికి చెందని టెక్నాలజీ' అని గూగుల్ సీఈవో వర్ణించారంటే.. మనం ఊహించే ఏఐ కంటే ఇది ఎన్నిరెట్లు పవర్‌ఫుల్‌గాఉండబోతున్నదో అర్థం చేసుకోవచ్చు. అసిస్టెంట్ నుంచి అడ్వైజర్ వరకు.. మీ ప్రతి అవసరాన్ని ముందే పసిగట్టేస్తుందట ఈ సరికొత్త 'డిజిటల్ జెనీ'. ఇప్పటివరకూ చూసిన చాట్‌బాట్లు మనం అడిగిన దానికి మాత్రమే సమాధానం ఇస్తాయి. కానీ 'ప్రాజెక్ట్ జెనీ' అలా కాదు. ఇది మీ అవసరాలను, మీ ఆలోచనలను ముందే పసిగట్టే.. ఓ 'ప్రోయాక్టివ్ ఏఐ'. మల్టీ-మోడల్ పవర్: ఇది కేవలం టెక్స్ట్ మాత్రమే కాదు.. మీరు చూస్తున్నది, వింటున్నది.. అంతేకాదు.. మీ చుట్టూ ఉండే పరిసరాలను కూడా అర్థం చేసుకుంటుంది. మీరు ఏదైనా పనిలో ఇబ్బంది పడుతుంటే.. మీరు అడగకముందే 'నేను సహాయం చేయనా?' అని అడుగుతుంది. అందుకే దీన్ని గూగుల్ తన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్‌గా పేర్కొంటున్నది. సుందర్ పిచాయ్ దీన్ని అంతలా పొగడటానికీ ఓ కారణం ఉంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదు. మన దైనందిన జీవితంలో ఓ భాగం కాబోతున్నది. మనిషికి, యంత్రానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే ఓ అద్భుత వంతెన ఇది. మనిషి టెక్నాలజీని వాడే విధానాన్నే పూర్తిగా మార్చేయబోతున్నది. మీ ఫోన్, ల్యాప్‌టాప్, చివరికి మీ ఇంటి స్మార్ట్ డివైజ్‌లతో అనుసంధానమై.. ఓ అదృశ్య నేస్తంలా మీకు తోడుగా ఉంటుంది. మీరు బిజీగా ఉన్నప్పుడు మీ మెయిల్స్ షెడ్యూల్ చేయడం మొదలుకొని, మీ మూడ్‌ను బట్టి మ్యూజిక్ ప్లే చేయడం వరకూ అన్నీ ఈ 'జెనీ'నే చూసుకుంటుంది. ఏఐ రేసులో గూగుల్ మార్క్!: ఏఐలో మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి దిగ్గజాలు పోటీ పడుతున్న తరుణంలో.. 'ప్రాజెక్ట్ జెనీ'తో గూగుల్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నది. ఇందులో వాడిన అల్గారి థమ్స్ ముసుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా డేటాను ప్రాసెస్ చేస్తాయి. కేవలం ఇన్ఫర్మేషన్ ఇవ్వడమే కాదు.. క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలనూసూచిస్తుంది. ఈప్రాజెక్ట్ మన చేతుల్లోకి వస్తే..'స్మార్ట్ లైఫ్' అనేపదానికి కొత్త నిర్వచనం లభిస్తుందనడంలో సందేహం లేదు. టెక్నాలజీ మన ఊహల కంటే వేగంగా దూసుకెళ్తున్నది. అల్లావుద్దీన్ దీపంలోని జెనీ.. కేవలం మూడు కోరికలే తీరుస్తుంది. గూగుల్ 'జెనీ' మాత్రం.. మన డిజిటల్ ప్రపంచంలో మరెన్నో అద్భుతాలు చేస్తుంది.

నాలుగేళ్ల వేట.. ఆ నలుగురిని లేపాశారు...
నలుగురు ఉగ్రవాదుల కథ సమాప్తం

ముంబై: జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు భారీ విజయాన్ని నమోదు చేశాయి. లష్కరే తోయిబా (ఎల్ఈటీ) సంస్థకు చెందిన సీనియర్ కమాండర్ మూసా అలియాస్ ఆసిఫ్ ఫౌజీని మంగళవారం బుద్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక ఫొటోలోని నలుగురు కీలక కమాండర్ల ముఠాలో మూసా చివరివాడు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఆ నలుగురు ఉగ్రవాదుల ఏరివేత పూర్తయినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.బుద్గాం జిల్లాలోని ఖాన్‌సాహిబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువత్‌కలాన్ ప్రాంతంలో మూసా కదలికలపై భద్రతా దళాలకు పక్కా గూఢచార సమాచారం అందింది. 2022 నుంచి కశ్మీర్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ నలుగురు కమాండర్లు అనేక హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం దాడి తర్వాత, ఈ నలుగురు కంబాట్ దుస్తుల్లో కలిసి ఉన్న ఫొటో ఒకటి బయటకు వచ్చి వైరల్ అయింది. అప్పటి నుంచి వీరిపై భద్రతా దళాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి.
ఈ ముఠాలోని మొదటి ఉగ్రవాది కుల్గాంకు చెందిన లష్కరే కమాండర్ జునైద్ భట్‌ను 2024 డిసెంబర్ 3న శ్రీనగర్‌లోని దాచిగామ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమార్చారు. ఏడుగురి మృతికి కారణమైన గగన్‌గీర్ దాడిలో ఇతను కీలక సూత్రధారి.రెండో ఉగ్రవాది సులేమాన్‌ను భద్రతా దళాలు 2025 జులై 28న 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో చేపట్టిన ఆపరేషన్‌లో మట్టుబెట్టాయి. వైరల్ ఫొటోలో ఉన్న సులేమాన్, పహల్గాం దాడిలో పాల్గొన్నట్లు దర్యాప్తులో తేలింది. మూడో ఉగ్రవాది, పాకిస్థానీ జాతీయుడైన యాసిర్‌ను 2026 సెప్టెంబర్ 4న బుద్గాంలో జరిగిన 'ఆపరేషన్ అఖ్దర్'లో హతమార్చారు.

రాజకీయామా నీదే పార్టీ?

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత విచిత్రమైన , ఆసక్తికరమైన సమీకరణాలకు తెరలేపాయి. సిద్ధాంతపరంగా బద్ధశత్రువులుగా కనిపించే పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారం కోసం చేతులు కలపడం 'అవకాశవాద రాజకీయం'గా కనిపిస్తున్నా, దీని వెనుక లోతైన వ్యూహాలు దాగి ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల కంటే స్థానిక గెలుపు గుర్రాలే కీలకం కావడంతో చాలా చోట్ల అనూహ్య పొత్తులు కనిపించాయి. బీజేపీ-కాంగ్రెస్, బీఆర్ఎస్-బీజేపీ వంటి అనంభవమైన కలయికలు కొన్ని మున్సిపాలిటీల్లో అధికార పీఠాలను కైవసం చేసుకున్నాయి. నిజామాబాద్ వంటి చోట్ల కాంగ్రెస్-మజ్లిస్ జతకట్టడం గమనార్హం. రాష్ట్ర స్థాయిలో నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నా, స్థానిక కౌన్సిలర్లు మాత్రం తమ ఉనికిని కాపాడుకోవడానికి పార్టీల మధ్య ఉన్న గీతలను చెరిపివేశారు.బీఆర్ఎస్ నేత హరీష్ రావు వంటి వారు ఇతర పార్టీల అనైతిక పొత్తులపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ, స్థానిక సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. గ్రామీణ , పట్టణ స్థానిక సంస్థల్లో నాయకత్వం వ్యక్తిగత ప్రాబల్యంపై ఆధారపడి ఉంటుంది. అసెంబ్లీ లేదా పార్లమెంట్ ఎన్నికల నాటికి ఈ సమీకరణాలు మారిపోయి, మళ్ళీ ఆయా పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రాజకీయాలు నడుస్తాయి. అయితే ఈ మున్సిపల్ ఎన్నికలు పార్టీల మధ్య ఉన్న రాజకీయ అంటరానితనం పోయిందని స్పష్టం చేశాయి.ఈ ఎన్నికల తర్వాత అత్యంత ఆసక్తికరమైన చర్చ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే ఈ రెండు పార్టీలు కలవడం ద్వారా ఓటు బ్యాంక్ ఏకీకరణ జరుగుతుందని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ఓట్ షేర్ కలిపితే అది అధికార పార్టీ కంటే ఎక్కువగా ఉండటమే ఈ చర్చకు ప్రధాన కారణం. కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి ఈ రహస్య లేదా బహిరంగ పొత్తు మున్సిపల్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.బీజేపీకి పట్టణ ప్రాంతాల్లో, బీఆర్ఎస్‌కు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టును కలిపితే బలమైన శక్తిగా ఎదగవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

అమ్మకాల ఒత్తిడికి ఆస్కారం...!

మార్కెట్ పల్స్ ఆర్బీఐ ద్రవ్య సమీక్ష, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు, వర్షపాతం అంచనాలు కీలకం దేశీయ స్టాక్ మార్కెట్లను పశ్చిమాసియా సంక్షోభానికితోడు వర్షాభావ పరిస్థితుల భయాలు వెంటాడుతున్నాయి. అమెరికా–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినా.. ఎల్‌నినో ప్రభావంతో ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే వీలుందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నా యి మరి. ఈ కారణంగానే గత వారం చివరి రోజు ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలకు లోనయ్యాయి. దీంతో అంతకుముందు వారంతో పోల్చితే గత వారం సెన్సెక్స్ 639.61 పాయింట్లు లేదా 0.84 శాతం పడిపోయి 74,775.74 దగ్గర నిలిచింది. నిఫ్టీ 171.55 పాయింట్లు లేదా 0.72 శాతం కోల్పోయి 23,547.75 వద్ద స్థిరపడింది. ఇక ఈ వారం ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష ఉన్నది. ఇందులో నిర్ణయాలు బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్లను ఎక్కువగా ప్రభావితం చేయనున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కీలక వడ్డీరేట్లను పెంచితే సెల్లింగ్ ప్రెషర్ ఖాయమని చెప్పవచ్చు. తగ్గిస్తే పెట్టుబడులకు మద్దతు లభించినట్టే అనుకోవచ్చు. అలాగే మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు పెరిగితే క్రూడాయిల్ రేట్లు పరుగులు పెట్టే అవకాశాలున్నాయి. దీంతో చమురు, సహజ వాయువు ఆధారిత రంగాల్లో అమ్మకాల ఒత్తిడి తప్పదు. అయితే శాంతి స్థాపనకు అడుగులు పడితే మార్కెట్లు పుంజుకోవచ్చు. తగ్గే ముడి చమురు ధరలు ఇందుకు



దోహదం చేయగలవు. కానీ దేశీయ మార్కెట్లో పెరుగుతున్న పెట్రో ధరలు.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ క్రమంలో సెంట్రల్ బ్యాంక్ రెపో రేటు పెరుగుతుందన్న అంచనాలే గట్టిగా వినిపిస్తున్నాయి. కాగా, జనవరి–మార్చికిగాను ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాల ప్రభావం కూడా మార్కెట్ ట్రేడింగ్‌పై ఒకింత ఉండనున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు ప్రాధాన్యతను కలిగి ఉంటాయి. ఇటీవలికాలంలో రూపీ వాల్యూ పెరుగుతుండటం ఒకింత సానుకూల అంశంగానే చెప్పుకోవచ్చు.

ఇరాన్ పౌరుల కోసం విరాళాలు.. సౌదీలో ఇద్దరు భారతీయుల అరెస్ట్



ఇరాన్ పౌరులకు సాయం చేయబోయి ఇద్దరు భారతీయ సోదరులు విదేశంలో చిక్కుల్లో పడ్డారు. టెహ్రాన్ ఎంబసీకి విరాళం పంపడంతో వారిని సౌదీ అరేబియా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాకు చెందిన మహమ్మద్ జాఫర్ ఐదేళ్ల కిందట ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వలస వెళ్లాడు. కొన్నాళ్లకు అతడి సోదరుడు మహమ్మద్ రహీబ్‌ను కూడా తీసుకెళ్లాడు. ఇటీవల పశ్చిమాసియాలో యుద్ధం వేళ ఇరాన్ (×ఖీఅ) పౌరులకు సాయం చేయాలని జాఫర్‌ను అతడి తల్లి కోరారు. దీంతో భారత్‌లోని ఇరాన్ దౌత్యకార్యాలయ బ్యాంకు ఖాతాకు అతడు 200 రియాల్స్ నగదును విరాళంగా ఇచ్చాడు. అయితే, ఆ డబ్బును తన సోదరుడు రహీబ్ ఫోన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేశాడు.

ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ విషయం తెలుసుకున్న సౌదీ అరేబియా భద్రతా సిబ్బంది మార్చి 27న రహీబ్‌ను అరెస్టు చేసి విచారణ జరిపారు. మూడు రోజుల తర్వాత జాఫర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు ఎక్కడున్నారో తెలియరాలేదు. దీంతో భారత్‌లోని వీరి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్రాన్ని సాయం కోరారు. తమ కుమారులను విడిపించాలనివిదేశాంగ శాఖను అభ్యర్థించారు. ఈ ఘటనపై రియాద్‌లోని భారత ఎంబసీ అధికారులు స్పందించారు. భద్రతా సంబంధిత వ్యవహారాల్లో జాఫర్, రహీబ్‌లను సౌదీ పోలీసులు అరెస్ట్ చేశారని, దీనిపై ఆ దేశ విదేశాంగ శాఖను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.

మైక్ కిందపడేసి.. ఇంటర్వ్యూ నుంచి వెళ్లిపోయిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనవ్యవహారశైలితో తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బహిరంగంగా తన అసహనాన్ని వ్యక్తంచేసిన ఆయన.. మైక్ తీసి కిందపడేశారు. ఇక చాలు అంటూ బయటకు వెళ్లిపోయారు. మీట్ ది ప్రెస్ ఇంట ర్వ్యూలో భాగంగా ఇరాన్ యుద్ధం ట్రంప్‌నకు ప్రశ్నలు ఎదుర య్యాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న చర్చలు ఎక్కడివరకు వచ్చాయని హోస్ట్ అడిగారు. అలాగే గత ప్రభుత్వం అన్యాయంగా పలువురిని లక్ష్యంగా చేసుకుందని ఆరోపిస్తూ.. వారికి పరిహారం ఇచ్చే ఉద్దేశంతో ప్రతిపాదించిన యాంటీ వెపనైజేషన్ స్కీమ్‌ను గురించి ప్రశ్నించారు. ఈ చర్చ సందర్భంగా మాజీ అధ్యక్షుడు జో బైడెన్, మీడియాపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. అలాగే 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ తాను చేసిన ఆరోపణ లను సమర్థించుకున్నారు. అయితే వీటన్నింటికి ఆధారాలు చూపించా లంటూ హోస్ట్ క్రిస్టెన్ వెల్కర్ పదేపదే అడిగారు. దీంతో ట్రంప్ సహనం కోల్పోయారు.



ట్రంప్ వద్దన్నా.. ఆగని ఇజ్రాయెల్.. తగ్గని ఇరాన్ "చాలా ఆధారాలున్నాయి. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. మళ్లీ ఇప్పుడు కాలిఫోర్నియాలో జరుగుతోన్న మేయర్ ఎన్నికల్లోనూ అదే జరుగుతో ంది. ఓటింగ్ పూర్తయినా కౌంటింగ్ ఆలస్యమవుతుండటం ఇందుకు నిదర్శనం" అని ట్రంప్ వ్యాఖ్యలు చేశారు.

అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం

"పెట్టుబడిదారి వ్యవస్థ అంతులేనిలాభాల కోసం ఆయుధాలను తయా రుచేస్తుంది. వాటితో పాటు శవపేటికలు కూడా అమ్ముడు పోవాలని చూస్తుంది. అందులో కూడా లాభాలు గడించాలని యుద్ధాలను తెచ్చిపెడుతుంది" అంటాడు కార్ల్‌మార్క్స్. సామ్రాజ్యవాదుల రక్తపిపాస, పెట్టుబడి లాభాపేక్ష లేకుండా మానవాళి చరిత్రలో జరిగే యుద్ధాలు దాదాపు అరుదు. ఈ యుద్ధజ్వాలల్లో సామాన్యులే సమిధలవుతారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ మీద దాడులు చేయ డాన్ని చెప్పవచ్చు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకు తీవ్రమవుతున్నాయి. గంటగంటకూ పరిస్థితి మారిపోతుంది. యుద్ధోన్మా దంతో చెలరేగుతున్న అమెరికా, ఇజ్రాయిల్‌ను నియంత్రించేందుకు ఇరాన్ ప్రతిఘటన దాడులు చేస్తోంది. ఈ సందర్భంగా ఎప్పుడు ఏ యుద్ధం వచ్చినా గుర్తుకు వచ్చే కవిత– "యుద్ధం ముగుస్తుంది. నాయకులు షేక్‌హాండ్స్ ఇచ్చుకుంటారు. నవ్వుతూ ఫొటోలు దిగుతారు. ఒక ముసలితల్లి అమరుడైన యుద్ధవీరుడి కోసం ఎదురుచూస్తుంది. ఒక వివాహిత తనభర్త కోసం ఎదురుచూస్తోంది. పిల్లలు వీర యోధుడైన తమ తండ్రి కోసం ఎదురుచుస్తారు. మన దేశాన్ని ఎవరు అమ్మారో నాకు తెలియదు. కానీ, దీని మూల్యం చెల్లించే వారిని మాత్రం నేను చూశాను" మహమ్మద్ డార్విస్ (పాలస్తీనా కవి) స్వప్నాలు చిద్రమై? బతుకులు అస్తవ్యస్తమై? శిథిలమై? రోడ్డున పడ్డ బాధితులు ఎందరో! ఇంత జరిగినా కూడా మానవాళికి ముప్పు తొలగిందా? అంటే లేదనే చెప్పాలి. సామ్రాజ్యవాదం బరితెగింపే దీనికి కారణం. వ్యక్తిగత లాభాపేక్షతో, యుద్ధాలను తెచ్చిపెట్టుకొని, ఎన్నో ఏళ్లుగా మానవుడు సాధించిన ప్రగతి,నాగరికతలను మన చేతులతో మనమే నాశనం చేసుకుంటున్నాం. అణుబూచిని కారణంగా చూపి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై దాడులకు తెగబడ్డారు. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమైనీ ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రి, మరో 44 మంది ఆర్మీ కీలక అధికారులు మరణించారు. ప్రతిగా ఆత్మ రక్షణలో భాగంగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయిల్ పశ్చిమాసియాలోని సైనిక స్థావరాలపై భీకర దాడులు జరిపింది. దీంతో ప్రపంచమంతా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.శాంతి ఒప్పందాలు జరగని పక్షములో ప్రపంచం మరో పెనుముప్పును ఎదుర్కొక తప్పదు. ఇప్పటికే పచ్చిమాసియా అగ్నిగుండంగా మారింది. అమాయక ప్రజలు ముఖ్యంగా పసిపిల్లలు ఈ యుద్ధంలో చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ రెండేళ్లలో ఇజ్రాయిల్ మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలపై వేల సంఖ్యలో దాడులు చేసింది. అమెరికా గత 132 సంవత్సరాలుగా ముఖ్యంగా రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ 'పస్తాదు'గా తయారై ఆధిపత్యం ప్రదర్శిస్తున్నది. భద్రత,స్వేచ్ఛ పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకుని, ఆ దేశాలలో తమను వ్యతిరేకించే పాలకులను తొలగించడంతో పాటు, ఆ దేశాల్లో కల్లోలాలు సృష్టిస్తున్నది.2025లో వెనిజులా అధ్యక్షుడిని ఖైదు చేయటం వరకు అదే ధోరణి. అదే బలుపు.

అదే ఆధిపత్యం. 1893లో హవాయిలో రాచరికాన్ని కూలదోయటం మొదలు 2023లో ఇరాక్‌లో సద్దాం హుస్సేన్‌ను పదవి నుండి తొలగించి, చంపటం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, పాలస్తీనా పరిణామాలు మొత్తంగా అమెరికా ఇతర దేశాలలో సైనిక జోక్యం చేసుకున్న సందర్భాలు 150కి పైగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కన్ను పశ్చిమాసియాపై పడింది. అక్కడ ఉన్న చమురు, ఇతర వనరులు దోచుకోవటం లక్ష్యంగా పెట్టుకొని, పశ్చిమ ఆసియాలో తన కీలుబొమ్మ దేశంగా పాలస్తీనా భూభాగాలను ఆక్రమించి, 1948లో ఇజ్రాయిల్ అనే 'టెర్రరిస్ట్' దేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటినుండి పశ్చిమ ఆసియాలో రక్తపాతం సృష్టిస్తున్నది. పాలస్తీనాలో జాతి హననానికి కూడా కారణమైంది. ఇది అమెరికా రక్తచరిత్ర. పశ్చిమాసియాలో ముడి చమురు,ఆయిల్, గ్యాస్ లాంటి ఖనిజ వనరులు కలిగి ఉండటం, మంచి రవాణా మార్గాలు ఉండటం కారణంగా, ఈ ప్రాంతం ప్రపంచంలోకెల్లా అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగింది. ఎగుమతి దిగుమతులకు, ప్రపంచ వాణిజ్యానికి ఆయువుపట్టుగా ఉంది.

కొంప ముంచుతున్న కృత్రిమ కొరత



కాకినాడ,: ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. విపక్షైసీపీఆయకులునిపై నిరసనలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏపీలో ఈ పరిస్థితి నెలకొందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి కొరత లేదని కూటమి అధికారంలో ఉన్న ఏపీలో మాత్రం ప్రజలకు పెట్రోల్,డీజిల్ దొరకడం లేదన్న విమర్శలు వస్తున్నా యి. అయితే సమస్యకు ప్రధాన కారణాలు పానిక్ కొనుగోళ్లు, సరఫరా ఆలస్యాలు, పరిశ్రమల డిమాండ్ మార్పులు అని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,500కి పైగా పెట్రోల్ బంకుల్లో 10?70 శాతం మూతపడ్డాయి. కర్నూలు, నంద్యాల్, గోదావరి, విశాఖలో నో స్టాక్ బోర్డులు కనిపించాయి. రోజువారీ 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9 వేల కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలకు 50 శాతం అధిక డిమాండ్ ఏర్పడటంతో సంక్షోభం తీవ్రమైంది.దొరకదనే కారణంతో చాలా మంది అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు.పానిక్ భయంతో అనవసర కొనుగోళ్లు పెరగడం కొరతకు ప్రధాన కారణం. సాధారణ అమ్మకాలకు రెట్టింపు డిమాండ్ వచ్చింది. పారిశ్రామికులు అధిక ధరల కారణంగా రిటైల్ డీజిల్‌కు మారారు,వ్యవసాయ రంగంలో కూడా డిమాండ్ పెరిగి ంది. యుద్ధాలు, ఆయిల్ కంపెనీల రెండు రోజుల ఆలస్య సరఫరా, క్రెడిట్‌కు బదులు క్యాష్ డిమాండ్ కృత్రిమ కొరతను మరింత పెంచాయి. సీఎం చంద్రబాబు పరిస్థితిపై సమీక్షలు నిర్వహించారు. అధిక సరఫరా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కొరత లేదని, పోయోకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేటు సంస్థల సరఫరా ఆగిపోవడంపై కూడా చర్చించారు.పానిక్ కొనుగోళ్లు తగ్గిస్తే సమస్య త్వరగా సద్దుమణుగుతుంది. ఆయిల్ కంపెనీలు సరఫరాను మెరుగుపర చాలి, పరిశ్రమలకు ప్రత్యేక సరఫరా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం డీలర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకత పెంచాలి.

పొలిటికల్ మైలేజ్ కోసం వైసీపీ: ప్రజా సమస్యల పట్ల పోరాడాల్సిన అవసరం ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీ మీద ఉ ంటుంది. కానీ ఏపీలో ఇందుకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో అక్కడ కూటమి జోరు ముందు వైసిపి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవలసిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడింది.. ఏపీలో కూటమి ప్రభు త్వానికి సమా ంతరంగా మరో పార్టీ లేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ అక్కడ తుడిచి పెట్టుకుని పోయింది కాబట్టి.. వైసిపి నే అనధికారికంగా ప్రతిపక్ష హోదాలో ఉంది. ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆ మధ్య రైతుల సమస్యల మీద ధర్నాలు చేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక అనధికారిక ప్రతిపక్ష నాయకుడిగా అది ఆయనకులభించిన గౌరవం. ఆయన ఆ పని చేయాలి కూడా.. కాకపోతే ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని చెప్పి ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే జనం అసలు సహించ రు.ప్రస్తుతం మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కొనసాగుతోం ది. ఇప్పటికీ ఇరాన్ హార్మోజ్ జలసంది విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ జల సంధి మీదుగా సరుకు రవాణా కావడం లేదు.

యాక్షన్ మోడ్ లోకి కేటీఆర్...



హైదరాబాద్,: రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్లు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్లు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉ ంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో తొలి అడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు. దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు.

అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు.

తన సోదరి కవిత రాజకీయాలు.. ఆమె పెట్టుకున్న టీఆర్ ఎస్ పార్టీపైనా కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడారు. కొత్త పార్టీ అని పిలుస్తూ.. "కొత్త పార్టీలపై ఎవరూ స్పందించొద్దు. సమయం, సందర్భం చూసుకుని కేసీఆర్ సర్ స్పందిస్తారు. అప్పటి వరకు ఓపికగా ఉండండి. ఎన్ని పార్టీలు వచ్చినా.. కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంలో రెచ్చిగొట్టే వ్యాఖ్యల విషయంలో మీరు అప్రమత్తంగా ఉండండి" అని నాయకులకు తేల్చి చెప్పారు. త్వరలోనే జిల్లాలు, మ ండలాల వారీగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ..

ఏపీకి 11,056 కోట్లు.. ఇదీ బాబు మార్క్ పరిపాలన.. సంపద..

విజయవాడ,: ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూ లమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024-2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025-26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు.

కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృ ద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు"ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తు



న్నాయి. భూమి కేటాయింపులు కూడా జరిగిపోతున్నాయి..

ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతు న్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని" భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.

గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ

విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నం లో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పం పించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొ దలయ్యాయి. ఇప్పటికాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే డేటా సెంటర్లు కూడా విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతున్నాయి. దీనికి తోడు క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో కూడా విశాఖపట్నం అగ్రగామిగా వెలుగొందడానికి అడుగులు వేస్తోంది.

'కర్ణ'గా రాఘవ లారెన్స్



పెన్ మూవీస్ అధినేత జయంతి లాల్ గడా సమర్పణలో.. ఆర్‌వీ స్టూడియోస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్ అసోసియేషన్‌లో.. దర్శకుడు రమేష్ వర్మ నుంచి ఐదు భాషల్లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా ఎపిక్ 'కర్ణ'. మహాభారతంలోని మహా వీరుడు కర్ణుడి మహాగాథ మరో సారి ఆవిష్కృతం కానుంది. ఈ మహా యోధుడి పాత్రలో నటుడు రాఘవ లారెన్స్ నటిస్తున్నారు. దర్శకుడు రమేష్ వర్మ తనదైన విజన్‌తో ఈ పురాణగాథను భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరిస్తున్నారు. రూ.150 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం తెలుగు, తమిళ, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో రూపొందుతోంది.

ఐదు భాషల్లో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక ఎపిక్.. అత్యున్నత నిర్మాణ విలువలు, భారీ సాంకేతిక ప్రమాణాలతో ప్రేక్షకులకు ఓ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించేందుకు సిద్ధమవుతోంది. భారీ సెట్స్, అద్భుతమైన వరల్డ్ డిజైన్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు, అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో 'కర్ణ' ప్రపంచాన్ని ఇంతకుముందెన్నడూ చూడని స్థాయిలో ఆవిష్కరిస్తున్నారు. మహాభారత కాలం నాటి రాజ్యాలు, యుద్ధభూములు, భారీ యుద్ధ సన్నివేశాలు.. ఇలా ప్రతి అంశాన్ని అత్యంత గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు.

ఫైనల్‌గా అఫీషియల్ అప్డేట్ ఇచ్చిన ధనుష్..!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నుంచి వస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'ఓమ్'. 'అమరన్' ఫేమ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది దసరా కానుకగా అక్టోబర్ విడుదల కాబోతున్నట్లు ఇప్పటికే టీమ్ ప్రకటించారు. కానీ ఈ సినిమా అనుకున్న టైమ్ కు రావడం లేదని, వాయిదా పడుతుందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా దీనిపై స్పందిస్తూ అఫీషియల్ అప్డేట్ ఇచ్చాడు ధనుష్. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా ఓ కీలక నోట్ షేర్ చేస్తూ.. 'ఎన్నో ఏళ్లుగా మనమందరం ఎంతో గౌరవించే, ఆరాధించే సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం 'జైలర్-2', మా సినిమా విడుదల పట్ల ఉన్న అపారమైన గౌరవంతో, మా చిత్రం 'ఓ' విడుదలను మరో తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించుకున్నాము. అలాగే.. ఈ ఏడాది దీపావళికి కూడా మేము మా చిత్రాన్ని విడుదల చేయడం లేదు, ఎందుకంటే అదే తేదీకి సూర్య గారి చిత్రం విడుదల కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. వాస్తవానికి, వారు తమ విడుదల తేదీని ముందుగానే ప్రకటించారు. సినిమా అండ్ పరిశ్రమ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, పెద్ద చిత్రాల మధ్య పరస్పర అవగాహన ఉండాలని, ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించుకోవాలని మేము బలంగా విశ్వసిస్తున్నాము.

'జార్జ్ క్రిష్' కథానాయిక...



దర్శకుడు శ్రీను వైట్లతో హీరో శర్వానంద్ తొలిసారి సినిమా చేస్తున్నారు. వీరి కాంబోలో 'జార్జ్ క్రిష్' సినిమా పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించనుంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈచిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. తాజాగా ఈసినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి ఇందులో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరీకి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ బూస్టర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.

భయంతో మంచి ప్రాజెక్ట్ వదులుకోవడం సిగ్గుగా అనిపించింది



సినిమాల్లో బోల్డ్ సీన్లు చేయడం, ఆన్-స్క్రీన్ రొమాన్స్ గురించి మాట్లాడటం బయటకు చాలా సాధారణంగా కనిపించినా, దానివల్ల నటీమణులు ఎదుర్కొనే మానసిక క్షోభ చాలా తీవ్రంగా ఉంటుందని నటి రాధికా ఆప్టే తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్‌లో ఎదురైన భయానక అనుభవాలను పంచుకున్నారు. గతంలో తాను నటించిన ఓ సినిమాకు సంబంధించిన ఇంటిమేట్ సీన్ లీక్ కావడంతో.. నాలుగు రోజుల పాటు ఇంటి నుంచి కాలు బయటపెట్టలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. ఆ లీక్ కారణంగా తన వ్యక్తిగత జీవితం ఎంతగా ప్రభావితమైందో చెబుతూ.. తన స్టైలిస్ట్ డ్రైవర్ ఆ వీడియోను చూసి తనను విచిత్రంగా చూడటం, అపార్ట్‌మెంట్ వాచ్‌మ్యా న్ కూడా దాని గురించి మాట్లాడటం తనను తీవ్రంగా భయపెట్టాయని చెప్పారు. మోగితే ఎవరో విమర్శించడానికి వస్తున్నారేమోనన్న టెన్షన్‌తో గడిపినట్లు తెలిపారు. ఆ క్లిష్ట సమయంలో తన డ్రైవర్, స్పాట్ బాయ్‌ను పిలిచి పరిస్థితిని వివరించి, మీకు అభ్యంతరం లేకపోతేనే నన్ను రక్షించండి అంటూ ధైర్యంగా మాట్లాడానని, వాళ్ళు తోడుగా నిలవడంతో నే తనకు భద్రతా భావం కలిగిందని రాధిక గుర్తు చేసుకున్నారు. అలాగే, కేవలం వ్యక్తిగత విషయాలే కాకుండా.. ఒకసారి తన కుటుంబానికి ప్రమాదం జరుగుతుందనే భయంతో తాను నిజంగా చేయాలనుకున్న ఓ మంచి ప్రాజెక్ట్‌ను కూడా వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు.

థ్రిల్ చేసే యూనిక్ కాన్సెప్ట్...



'డీజే టిల్లు'తో దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన విమల్ కృష్ణ.. మరో క్విర్కీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా చిలక ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ చిలక, రాజేష్ జగ్తియాని, హిరాచంద్ దండ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా ఈనెల థియేటర్లలోకి రానుంది. హీరో రాగ్ మయూర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరోగా వస్తున్నాను. ఇది నాకు చాలా ఆనందంగా ఉంది. 'డీజే టిల్లు' పెద్ద హిట్ తర్వాత విమల్ కృష్ణ నాతో సినిమా చేయాలనుకున్నారు. ఆయన ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. హీరో రాగ్ మయూర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరోగా వస్తున్నాను. ఎందుకంటే ఇలాంటి కథ ఎక్కడా లేదు. ఇలాంటి కథపై ఎవరూ సినిమా చేయలేదు. ఈనెల 25న ఒక అద్భుత మైన సినిమా మీ ముందుకు రాబోతోంది' అని అన్నారు. 'ఈ సినిమా మీద నేను చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. 100% హిట్ కొడుతున్నాం. 'డీజే టిల్లు' మీకు ఎలా సర్‌ప్రైజ్ ఇచ్చిందో, ఈ సినిమా కూడా మిమ్మల్ని 100% సర్‌ప్రైజ్ చేస్తుంది' అని డైరెక్టర్ విమల్ కృష్ణ చెప్పారు. ప్రొడ్యూసర్ రాజీవ్ చిలక మాట్లాడుతూ, 'ఇది స్టోరీ, కథనం, ప్రెజెంటేషన్‌లో డిఫరెంట్‌గా ఉండే సినిమా. చాలా యూనిక్ ఫిల్మ్' అని తెలిపారు. 'సినిమా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమా మీ అందరి అభిమానంతో పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని ప్రొడ్యూసర్ మేఘా చెప్పారు.

ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతారు...

ఆర్కా మీడియా వర్క్స్, షోయింగ్ బిజినెస్ బ్యానర్ల మీద శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని, ఎస్ఎస్ కార్తికేయ నిర్మించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన ఈ సినిమాతో శశాంక్ యేలేటి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఈ క్రమంలో మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరోఫ్ ఫహద్ ఫాజిల్ మాట్లాడుతూ, 'తెలుగు నుంచి నాకు ఇంత ప్రేమ వస్తుందని, హైదరాబాద్‌లో ఇంత లవ్ దొరకుతుందని అనుకోలేదు. ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఫ్యామిలీతో కలిసి చూడండి. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. కార్తికేయ, శోభు గొప్ప నిర్మాతలు. సారా వల్ల ఈ సినిమా నాకు ఎంతో ప్రత్యే కంగా మారింది. నాకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మాకు సపోర్ట్ చేసిన బాలయ్యకి, కమల్ కి, మోహన్ లాల్ కి థాంక్స్' అని అన్నారు. 'ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. శశాంక్ కథను, స్క్రీన్ ప్లేని చాలా కొత్తగా రాసుకున్నాడు. టీజర్‌తో కొంత కథను రివీల్ చేశారు. ట్రైలర్‌తో మరి కొంత కథను చెప్పే ప్రయత్నం చేశాం. ఫహద్‌ని తెలుగులో ఇంట్రడ్యూస్ చేస్తుండటం ఆనందంగా ఉంది. సారా అద్భుతంగా నటించింది.

నిమ్మ ఆకులను ఎలా ఉపయోగించాలంటే..!

ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



నిమ్మకాయల వల్ల మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసాన్ని చాలా మంది వేసవిలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. దీని వల్ల శరీరంలో ఉన్న వేడి తగ్గుతుంది. నిమ్మకాయల్లోని రసంలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా వ్యాధులను దరి చేరకుండా చేస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. అయితే నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ చెట్టు ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి.

నిమ్మ ఆకులను ఉపయోగించి అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. నిమ్మ ఆకుల్లో సిట్రిక్ యాసిడ్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా చూస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి.

నిద్రలేమి సమస్యకు..: నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి నీటిలో వేసి మరిగించాలి. 10 నిమిషాలు మరిగాక స్టవ్‌ను ఆఫ్ చేసి నీళ్లను వడకట్టి ఆ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే కొద్దిగా తేనె కలిపి తాగేయాలి. ఈ నీళ్లను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుం ది. రాత్రి పూట ఈ నీళ్లను తాగితే మనస్సుకు విశ్రాంతి కలిగి నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ నీళ్లను సేవించడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అసిడిటీ సమస్య ఉన్నవారు మాత్రం ఈ నీళ్లను సేవించకూడదు. నిమ్మ ఆకులను కొన్ని తీసుకుని కొద్దిగా నలిపి చర్మం కనిపించే ప్రాంతాల్లో రాయాలి. దీంతో దోమలు దూరంగా పోతాయి. అలాగే ఇంట్లో కిటికీలు, తలుపులు, ఇతర ప్రదేశాల్లో నిమ్మ ఆకులను నలిపి చిన్నపాటి గిన్నెలో ఉంచితే ఈగలు, పురుగులు, బొద్దింకలు రాకుండా అడ్డుకోవచ్చు.

చర్మ సంరక్షణకు..: నిమ్మ ఆకులను కొద్దిగా నలిపి నీటిలో వేసి బాగా కలిపి ఆ నీళ్లతో స్నానం చేయాలి. దీంతో చెమట వాసన రాదు. దుర్వాసన రాకుండా అడ్డుకోవచ్చు. శరీరం చక్కని వాసనను అందిస్తుంది. ఇది మనస్సును కూడా రిలాక్స్ అయ్యేలా చేస్తుంది. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి కాంతివంతంగా మారుతుంది. చర్మం మెరుస్తుంది. సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది. కొన్ని నిమ్మ ఆకులను నీటిలో వేసిమరిగించాలి. ఆ నీళ్లను సగం బకెట్ గోరు వెచ్చని నీటిలో పోసి కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో పాదాలను మునిగేలా 15 నిమిషాల పాటుఉంచాలి.ఇలాచేస్తుంటే పాదాలకండరాలకు ప్రశాంత త లభిస్తుంది. పాదాలు, కాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా..: నిమ్మ ఆకులను సహజసిద్ధమైన రిఫ్రెషనర్‌గా కూడా ఉపయోగించవచ్చు. నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేకరించి ఒక స్ప్రే బాటిల్‌లో పోసి ఉపయోగించాలి. ఇంట్లో దుర్వాసన వస్తున్న చోట్లలో ఈ నీళ్లను స్ప్రే చేయాలి. దీంతో వాసన పోతుంది. రూమ్ అంతా పరిమళంతో నిండిపోతుంది. నిమ్మ ఆకులను బాగా నూరి మెత్తని పేస్టులా చేసి అందులో కాస్త తేనె, పెరుగు వేసి కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేయాలి. దీన్ని ముఖానికి రాసి ఆరిన తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత చర్మ కణాలు తొలగిపోతాయి. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం మృదువుగా మారుతుంది. చర్మంపై అలర్జీలు వచ్చే వారు ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసి ఈ చిట్కాను ఉపయోగించాలి. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో పెరుగు కలిపి జుట్టుకు పట్టించి కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి.

చలికాలంలో గుడ్డు తింటే..?



చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, జలుబు, అలసట తగ్గించడానికి గుడ్లు అనువైన సూపర్ ఫుడ్ అని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేసి, జీవక్రియను చురుకుగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచి, కండరాలను బలోపేతం చేస్తాయి. శీతాకాలం ప్రారంభం కాగానే చల్లదనం, జలుబు, అలసట వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడతాయి. ఈ నేపథ్యంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం అత్యవసరం. వైద్యులు, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుడ్లు చలికాలానికి అనువైన సూపర్ ఫుడ్‌గా పనిచేస్తాయి. గుడ్లలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, అధిక నాణ్యత గల ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. ఇవి శరీర జీవక్రియను చురుకుగా ఉంచి, చలి ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఉదయాన్నే అల్పాహారంలో గుడ్లు తీసుకోవడం వల్ల రోజంతా శరీరం వెచ్చగా ఉండటమే కాకుండా, జలుబు వల్ల కలిగే బిగుతు కూడా తగ్గుతుంది. శీతాకాలంలో శరీరానికి అదనపు శక్తి అవసరం. గుడ్లు పోషకాహారంతో నిండిన సంపూర్ణ ఆహారంగా ఉపయోగపడతాయి. తక్కువ పరిమాణంలోనే ఎక్కువ పోషణ అందించడం వీటి ప్రత్యేకత. గుడ్లలోని ప్రోటీన్ కండరాలను బలోపేతం చేసి, అలసటను తగ్గిస్తుంది. విటమిన్ డి, విటమిన్ బి12, సెలీనియం వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి.

రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా..?



రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకిరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపాటై పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎంఎంహెచ్‌జి నుంచి 15 ఎంఎంహెచ్‌జి వరకు పెరుగుతాయి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com